ప్రో: పడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పాపయ్యపేట చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 108 | వెల : 4 | గురువారం 03 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

- ప్రధానిపై సీఎం రేవంత్ కామెంట్స్
- మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి?
- ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జన
- పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**న్యూఢిల్లీ,2:** బీసీ బిల్లు ఆలోచనకు స్పూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. **రాహుల్ మాట ప్రకారం...** బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి వివరాలు 2లో

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2:** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రా యాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బిసిపై కీలక ప్రకటన చేసిన పొంగులేటి



**నాగర్‌కర్నూల్:** ఎస్ఎల్‌బిసిలో ప్రమాదం జరిగి 40 రోజులు దాటుతున్న వేళ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రమాదం జరగడం అత్యంత బాధకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ వివరాలు 2లో

# సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్2:** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారి కంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు. **సబ్బండ వర్గాల సమానత్వానికి**



**పాటుపడిన పాపన్న :హరీశ్‌రావు...** బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం వివరాలు 2లో



# వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా

**న్యూఢిల్లీ:** వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ, హరియాణా, యూపి వంటి వివరాలు 2లో

# ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

- అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం
- కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్

**ఒంగోలు,ఏప్రిల్ 02:** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజక వర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు..



ఐదు సంవత్సరాల్లో 20 లక్షల వివరాలు 2లో

# భూములు అమ్మితే ఖబర్దార్..మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల




**హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ (హెచ్‌సి యూ) భూముల జోలికి వస్తే ఖబర్ధార్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఆ భూములకు తాము రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఢిల్లీలో బుధవారం భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులంతా ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలందరూ కూడా ఢిల్లీకి వచ్చారు. అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానంతో వచ్చిన భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1969లో మా రాష్ట్రం మాకు కావాలని తెలంగాణ సమాజం, వివరాలు 2లో

# మాజీ సీఎం లాలూకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



**బిహార్:** బిహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పాట్నా విమానాశ్రయానికి తరలిస్తుండగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం 4.05 గంటలకు ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం ఎక్కాల్సిన ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది.గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న లాలూ ప్రసాద్ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం వైద్య నిపుణులు ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అధునాతన చికిత్స కోసం ఆయనను ఎయిర్ అంబులెన్స్ ద్వారా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించే అవకాశం ఉంది.

# జామ్‌నగర్‌లో కూలిన జాగ్వార్ యుద్ధ విమానం..

**జామ్‌నగర్:** గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయింది. ఈ విషయాన్ని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. జామ్‌నగర్‌లోని సువర్ద సమీపంలో బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. విమానంలో సాంకేతికత లోపం కారణంగా పొలంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎయిర్ పోర్ట్ అధికారులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు."భారత వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానం జామ్‌నగర్‌లో కూలిపోయింది. ఒక పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు.. మరొకరి కోసం వెతుకుతున్నారు" అని ఎస్పీ ప్రేమ్‌సుఖ్ దేలు అన్నారు. కూలిపోయిన విమానం సాధారణ శిక్షణా కార్యక్రమంలో ఉన్నట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. ఈ ఘటనపై కోర్టు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎస్ఎల్‌బిసిపై కీలక ప్రకటన చేసిన పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని.. మరో 15 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించారు. అయితే ఈ ప్రాజెక్టును ఎన్ని ఇబ్బందులు ఎదురైన పూర్తి చేస్తామని తెలిపిన మంత్రి ప్రమాద్ంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా.. ఇద్దరి మృతదేహాలను ఇప్పటివరకూ బయటకు తీశారు. మిగితా మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉంది.

## సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి, వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బహుజనుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటు పడింది. పాపన్న గౌడ్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగి రిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి మళ్లీ నిధులు తీసుకువచ్చారు.. వైసీపీ పరిస్థితి చూస్తే జాలేస్తుంది.. వాళ్లు పని చేయరు.. ఇంకొకరిని పని చేయనివ్వరు.. సిబిజి ప్లాంట్ కి వైసీపీ నాయకులు అడ్డుపడొద్దు.. అడ్డుపడే వాళ్ళ పేర్లు రెడ్ బుక్ లోకి ఎక్కుతాయి.. సైకో పాలనకి తెలుగుదేశం పార్టీ తగ్గేదే లేదని ఆనాడే చెప్పా.. 94 శాతం సీట్లలో ఎన్డీఏ కూటమిని గెలిపించారు.. త్వ రలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని లోకేష్ వెల్లడించారు.

## వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపె ట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్2:** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. **అయిననూ హస్తిన పోయి రావలె...** 'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొళి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, వి హెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## భూములు అమ్మితే ఖబర్దార్..మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థిలోకం ఆనాడు ఉద్యమాలు చేసిందని తెలిపారు. 369 మంది విద్యార్థులను ఆనాటి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని గుర్తు చేశారు. ఆ విద్యార్థుల త్యాగ ఫలితంగా 6 పాయింట్ ఫార్ములాలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని ఈటల గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు అమ్మకపోతే ఒక్క రోజు కూడా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదని చెప్పి యూనివర్సిటీ భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. 400 ఎకరాల భూమిని 40 వేల కోట్లకు అమ్మి సర్కారు నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగట్టిందని దుయ్యబట్టారు. యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు ఇందుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు కట్టడానికి కనీసం స్మశాన వాటికలకు కూడా హైదరాబాద్‌లో స్థలం దొరకడం లేదని, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారవద్దు కాంక్రీట్ జంగిల్‌గా హైదరాబాద్‌ను చేయవద్దని విద్యార్థులు మొక్కవోని ధైర్యంతో ఆందోళన చేస్తుంటే వారి మీద ప్రభుత్వం పోలీసుల్ని ఉసిగొల్పి దాడులు చేసి విద్యార్థుల రక్తం కళ్ల చూస్తున్నారని మండిపడ్డారు. వందల బుల్డోజర్లతో చెట్లను కూల్చివేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

- హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు
- రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్టం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్2 :** ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- సమయాన్ని పొడిగించిన యాజమాన్యం



**హైదరాబాద్, ఏప్రిల్2:** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

- వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర
- పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త
- విచారణలో విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్, ఏప్రిల్2 :** వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.



# మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రెస్ మీట్ కామెంట్స్








**కరీంనగర్** నగరంలో యువకులు, విద్యార్థులు, క్రీడల పట్ల ఆసక్తి ఉండి... ప్రావీణ్యం సంపాదించాలన్న ఆలోచనలో ఉన్నారు. అవకాశాలు లేక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గౌరవ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు నిన్న కేంద్ర యూత్ క్రీడల శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ ను కలవడం జరిగింది. క్రీడా కారులకు అంభేడ్కర్ స్టేడియం లో సరైన వసతులు లేవనే విషయాన్ని క్రీడ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెల్లి... సౌకర్యాలు కల్పించాలని వినతి సమర్పించారు. క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ.... అంభేడ్కర్ స్టేడియం అభివృద్ధి కి నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. అంభేడ్కర్ స్టేడియం లో క్రీడాకారులు, యువకులు, విద్యార్థుల కోసం 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ను అందుబాటులోకి తేవాలని, రాత్రి సమయంలో కూడ క్రీడలు జరిపేందుకు సదుపాయంగా ఉండాలని ఫ్లడ్ లైట్స్, స్టేడియం గ్యాలరీలో పై కప్పు ఏర్పాటు చేయాలని మన్ సుక్ మాండవీయ ను కోరడం జరిగింది. కేంద్ర మంత్రి మన్ సుక్ మాండవీయ గారు పూర్తి స్థాయిలో హామీ ఇచ్చి.... డీపిఆర్ పంపిస్తే వెంటనే సాంక్షన్ ఇస్తామని బండి సంజయ్ గారికి హామీ ఇచ్చారు. అందులో మాకు పాల్గొనే అవకాశం కల్పించిన క్రీడా శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ గారికి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి కరీంనగర్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు. క్రీడలు మనిషి జీవితంలో ఒక భాగం. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంను కల్పించేవి క్రీడలు. తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లా మంచి పేరు రావాలన్నా క్రీడా సదుపాయాలు చాలా ముఖ్యం. 25 కోట్ల రూపాయల నిధులతో స్టేడియం లో సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చినందుకు ఇద్దరు కేంద్ర మంత్రులకు నగర ప్రజల పక్షాణ ధన్యవాదాలు. గతంలో కూడ స్మార్ట్ సిటీలో ఇండోర్ స్టేడియం ఆధునీకరణ, బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, హాకీ గ్రౌండ్, స్టేడియం చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇతర సౌకర్యాలు అన్ని కూడ బండి సంజయ్ గారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. దానికి అదనంగా కూడ ఈ సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తున్న చక్కటి శుభవార్త అన్నారు. అధికార పార్టీలో కొనసాగుతున్న మంత్రి ఒక వైపు, గత ప్రభుత్వం లో మంత్రి గా పనిచేసిన నాయకులు మరో వైపు నగర మంచి నీటి సదుపాయం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తూ... ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారు. కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాంలో ప్రజల త్రాగు నీటికి సరపడా నీటిని నిల్వ ఉంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కూడ గతంలో మంత్రిగా ఉన్న నాయకులు పాటించలేదు, ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి దాన్ని పాటించక పోవడం చాలా దారుణం. అమృత్ లో 132 కోట్ల రూపాయలు వెచ్చించి... నగరంలో త్రాగు నీటి కోసం కొత్తగా రిజర్వాయర్ నిర్మాణం చేస్కోని... పైపు లైన్లు వేసి...సరిపడ మోటార్లు ఏర్పాటు చేస్కోని గత నాలుగు సంవత్సరాలు ప్రతి రోజు నీరు ఇచ్చిన నగరాన్ని ఈ రోజు ప్రజలు త్రాగు నీటి కోసం ఎదురు చూసేలా చేసిన నాయకులు వీరిద్దరు. ప్రజలకు తాగు నీరు అందించాలనే ఆలోచనలు మరిచి ఇద్దరు ఒకరి పై ఒకరు వాఖ్యలు చేస్కుంటూ... సమస్యను తప్పుదారి పట్టించడం దుర దృష్టకరం. మళ్లీ 147 కోట్ల రూపాయల పనులు అమృత్ 2 లో జరుగుతున్నాయి. నగర ప్రజలకు ప్రతి రోజు నీరు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ 1,2 లో నిధులు కేటాయించి నీరు అందిస్తుంటే... త్రాగు నీరు లేకుండా చేస్తున్న నాయకులు ఎవరు. నగర ప్రజలకు వేసవి కాలంలో త్రాగు నీరు అందుబాటులో లేకుండా ఇబ్బందుల్లోకి నెట్టిన నాయకులు సమాదానం చెప్పాలని డిమాండ్. దిగువకు నీరు విడుదల చేస్తున్నా ఇద్దరు నాయకులు పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. నీల్లు దిగువకు వదిలి... ప్రజలను తప్పదోవ పట్టించడం చాలా భాదకరం. మానేరు డ్యాంలో 2 టీఎంసీల సిల్ట్ ఉందని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. మరీ డ్యాంలో ప్రజలకు సరిపడా నీటి మట్టం ఎక్కడ ఉందో చెప్పాలి. దిగువకు నీరు వదులుతూనే డ్యాంలో సరిపడ నీరు ఉంది ప్రజలకు డోకా లేదని... ప్రభుత్వ ? ? ? ? ? చెప్పడం హాస్యాస్పదం. ఇదెక్కడి ద్వంద నీతి అని ప్రశ్నిస్తున్నాను. మిడ్ మానేరు లో నీరు లేకుండా 3 టీఎంసీల నీరు లోయర్ మానేరు డ్యాం కు ఎక్కడి నుండి వస్తాయో చెప్పాలి. నీల్ల పై కప్పు రాజకీయాలు చేసే పరిస్థితి మాకెవ్వరికి లేదు... నీల్ల పై ప్రాయము రాజకీయం చేస్తున్నది ఎవరో ప్రజలకు అర్థమౌతుంది. డ్యాం ను ఖాళీ చేసి త్రాగు నీరు లేకుండా ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నాను. విలీన గ్రామాలతొ సహా నగరంలొ 10 లక్షల జనాభా ఉందన్న విషయాన్ని మరిచిపోయి... ఎలాంటి ప్రణాళిక లేకుండా నీళ్ళు దిగువకు వదిలారు. నీళ్ళు వస్తాయని ప్రజలను మభ్యపెట్టడం చాలా బాధకరం కరీంనగర్ నగర ప్రజలకు ప్రతి త్రాగు నీరు అందించాలన్నది మా డిమాండ్. అమృత్ పథకంలో ప్రజల త్రాగు నీటి కోసం వందల కోట్లు ఖర్చు చేసినం. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో 279 కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది. ప్రజలకు త్రాగు నీరు ఇవ్వాలని 279 కోట్లు ఖర్చు చేస్తే... డ్యాంలో నీరు లేకుండా చేయడం ఎంత దర్మార్గం అని ప్రశ్నిస్తున్నానుప్రతి రోజు నీరు వస్తే మహిళలు సంతోషం వ్యక్తం చేసిన పరిస్తితి. ఇలాంటి మహిళలను కష్టపెట్టడం మానుకొండి. ఉన్న సౌకర్యాలు తొలగించి... కొత్త సౌకర్యాలు కూడ కల్పించక పోవడం దారుణం. ప్రజలకు ప్రతి త్రాగు నీరు ఇచ్చేంత నీరు డ్యాంలో నిల్వ ఉంచాలి... ఆదిశగా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీస్కోవాలని నగర ప్రజల పక్షాణ డిమాండ్ చేస్తున్న. గత సంవత్సరం ఏప్రిల్ లో 5 టీఎంసీలకు తీసుకొచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం 3 టీఎంసీల కు పడగొట్టింది. త్రాగు నీరు ఎక్కడ నుండి ప్రజలకు అందిస్తారో అధికారంలో ఉన్న నాయకులు స్పష్టం చేయాలి. లా కళాశాల విషయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిల్లీలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి ని కలిసి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. దానికి సానుకూల స్పందన వచ్చింది. ఇంజనీరింగ్ కళాశాల తరలింపు విషయం చాలా దారుణం. యూనివర్సిటీ పరిదిలోనే నిర్మాణం చేయడం సమంజసం.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రమాణ స్వీకారంకు



**గోనెమడతల కనకరాజు ఆధ్వర్యంలో తరలివెళ్లినకొత్తపేట. పి.గన్నవరం నియోజకవర్గాల బీజేపీ నేతలు**




**రావులపాలెం:** ఎమ్మెల్సీ సోము ప్రమాణ స్వీకారంకు తరలివెళ్లిన బీజేపీ నేతలు ఎన్డియే కూటమి ప్రభుత్వంలో ఇటీవల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు. సీనియర్ నేత. సోము వీర్రాజు బుధవారం నాడు అమరావతిలోని రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి. గన్నవరం. కొత్తపేట నియోజకవర్గాల బీజేపీ నేతలు తరలివెళ్లారు బీజేపీ సీనియర్ నాయకులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి.గోనెమడతల కనకరాజు ఆధ్వర్యంలో అంబాజీపేట మండలంలోని వాకలగరువు నుండి రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట నుండి పలువురు బీజేపీ నేతలు ర్యాలీగా కారుల్లో బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు.కో.కన్వీనర్ గం( దోతు వీరగోవిందరావు. యస్.సి.మోర్చా జిల్లా అధ్యక్షులు. పోనుగుపాటి శ్రీనివాస్.ఓబిసి మోర్చా నాయకులు పసుపులేటి మహాలక్ష్మి రావు. కముజు శ్రీనివాస్. జి.రాజు.కొప్పిరెడ్డి విజయ్.మద్దింశెట్టి బాబీ.కొప్పిరెడ్డి సతీష్.అడపా వెంకటరత్నం. వీరబాబు. బుజ్జి తరలివెళ్లారు

# సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**ఉప్పల్, ఏప్రిల్ 02(న్యూస్ 9):** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి మరియు ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బుధవారం మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి హెచ్ బి కాలని ఫస్ట్ ఫేస్ వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి మరియు ధీరత్వానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. “సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని, పట్టుదలని, ఆయన పోషించిన చారిత్రక పాత్రను అందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రశంసనీయమైనది” అని అన్నారు. అలాగే, పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చేందుకు, తెలంగాణలో వేలాది మంది దళిత, బహుజన నాయకులను ఎదుగదీసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, విద్యుత్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అనంతుల రామ్ మూర్తి గౌడ్, పొదుపునూరి మల్లేష్ గౌడ్, భూపాల్ గౌడ్, చంద్రయ్య గౌడ్, ఎట్టయ్య గౌడ్, సురేష్ గౌడ్, నవీన్ గౌడ్, అశోక్ గౌడ్, అంజయ్య గౌడ్, బాలరాజ్ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, సాయిలు గౌడ్, గౌడ జెఏసి రాష్ట్ర కో కన్వీనర్ ముత్యం ముఖేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, దాస్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.


# కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం ? 40 రూపాయలు ఖర్చు పెడుతుంది.

**కాంగ్రెస్ సర్కార్ పెండింగ్ లో ఉంచిన రేషన్ కార్డులను వెంటనే క్లియర్ చేయాలి. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి రూరల్ :** రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు ఖర్చు పెడుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు.బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బిజెపి నాయకులు చొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్లకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని, ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని , దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. బియ్యంలో 75% సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,ముంజాల అశోక్,మద్ది శ్రీనివాస్, జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్,ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, దుర్మట్ల గంగరాజు, మునిందర్, , అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మా తల్లిదండ్రుల పడిన కష్టం మేము వృధా కానివ్వలేదు.




**అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దుబ్బ తండ సోదరీ సోదరుల విజయ గాథ.**



**మిర్యాలగూడ 02 ఏప్రిల్, ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పర్రునాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల దుబ్బతండాకి చెందిన అన్నతమ్ముళ్ళతో పాటుగా వారి సోదరి యేక్క విజయ గాథను తండావాసుల్లో పండగ వాతావరణం నెలకొన్నదని చెప్పవచ్చు.వారి విజయ గాథ ఈ విధంగా ఉన్నది ఒకరు రైల్వే స్టేషన్ మాస్టారు కాగా ఇంకొకరు జూనియర్ లెక్చరర్ గా లాస్ట్ బట్ నాట్ లీస్ట్ అన్నట్లు ఇంకొకరు తాజాగా విడుదలైన గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించారు.ఇక వివరాలలోనికి వెళ్తే తేజవత్ మల్య నాయక్ కి ముగ్గురు కొడుకులలో పెద్ద కుమారుడు టి.చినసక్రు ఆ తర్వాత కవల పిల్లలైన రాము,లక్ష్మణ్ వారి కుటుంబంలో మొదటగా రాము పెద్ద కుమారుడైన తేజావత్ నేతాజీ రైల్వే స్టేషన్ మాస్టారుగా 2022 లో ఉద్యోగం సాధించగా( రాము హైదరాబాద్ లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఇద్దరు కుమారులను ఉన్నత విద్యను అందించటానికి తీవ్రంగా కష్టపడడం జరిగింది ) ఆ తరువాత చినసక్రు యొక్క చిన్న కూతురైన రమాబాయి ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్ గా 2024వ,సంవత్సరంలో ఉద్యోగం సాధించింది (చినసక్రు గ్రామంలో చిన్న కిరాణా దుకాణం నడుపుతూ అపుడప్పుడు చేపల వేటకు వెళ్ళి కుటుంబ ఆర్థిక పరిస్థితులను నెట్టకు వస్తూ పిల్లల చదువుల పట్ల ఎప్పుడు నిర్లక్ష్యం వహించలేదు)ఇక లక్ష్మణ్ పెద్ద కుమారుడైన తేజావత్ అశోక్ నాయక్ పరీక్ష ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ గా 2025 వ,సంవత్సరంలో బాధ్యతలు నిర్వహిస్తారని సంతోషం వ్యక్తం చేస్తూ తను వ్యవసాయం చేసుకుంటూ ప్రతిరోజు మిర్యాలగూడ పట్టణంలోని అడ్డా మీద కూలి పనికి పోయి తన ఇద్దరు కుమారులని ప్రభుత్వ ఉద్యోగాల కోసం హైదరాబాదు నగరంలో ఉన్నత చదువులు చదివించాలని నేను పడ్డ కష్టానికి ఫలితం ఇప్పుడు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

## విస్సన్నపేటలో బిసి ఓసి కార్పొరేషన్ లోన్ మేళా

### యండిఓ చిన రాట్నాలు



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్న పేట మండల కార్యాలయంలో ఈ రోజు బిసి ఓసి కార్పొరేషన్ లోన్లకు సంబంధించి లేదా బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ ఈ కార్యక్రమానికి సుమారు 1200 మందికి పై చిలుకు అర్జీలను ఆన్లైన్ ద్వారా నమోదు జరిగినట్లు యండిఓ చినరాట్నాలు తెలియచేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు జరిగిన లోన్ మేళాను బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మిగిలిన వారిని కూడా అనుసంధానం చేస్తూ నిర్వహించగా అందులో మొత్తంగా 67 యూనిట్స్ మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇవ్వగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన 1200 మంది పై చిలుకు అర్జేదారులకు లోన్లు ఇవ్వటం సాధ్యం కాదు కాబట్టి ఒక్కొక్క యూనిట్ కి లక్ష రూపాయలకు కుదిస్తూ ఎక్కువ మంది అర్హత కలిగిన వారికి అవకాశం కల్పించేందుకు ఆలోచన చేసి బ్యాంకర్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది కనుక వచ్చిన మొత్తం యూనిట్స్ యొక్క మొత్తాని ఈ విధంగా విభజించి జారీ చేసేలా మంచి ఆలోచనతో రూపకల్పన చేయనున్నట్లు అలాగే ఒక్క విస్సన్నపేట నుండే 600 పై చిలుకు అర్జీ దారులు ఆ లోన్ సమ్మేళనములో పాల్గొనటం కూడా దృష్టిలో పెట్టుకొని సాధ్యం అయినంత ఎక్కువ మందికి ఈ లబ్ది చేకూరేందుకు అవకాశం ఇస్తూ అలాగే గతంలో లబ్ధి పొందిన వారు ఉంటే వాటికి ఈ అవకాశం కల్పించటం సాధ్యం కాదని,సివిల్ స్కోర్ కూడా పరిగణనలోకి తీసుకోవటం జరుగుతుందని,గతంలో డిఫాల్టర్స్ ఉన్న వారిని ప్రక్కన పెట్టే అవకాశం ఉందని మొత్తానికి నిబంధనలకు అన్ని రకాలుగా అర్హత ఉన్న వారికి అవకాశం కల్పించటం జరుకుతుందని ఆయన తెలియచేసారు.

# నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన



**మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ దంపతులు తిరునగర్ భార్గవ్ - నాగలక్ష్మి.**

**మిర్యాలగూడ 02 ఏప్రిల్, ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో బుధవారం నూతన పట్టు వస్త్రాల అలంకరణ కార్యక్రమానికి తన అభిమాని ఆహ్వానించగా మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తోపాటుగా వారి సతీమణి నాగలక్ష్మి మరియు కౌన్సిలర్లు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని వారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుగా బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఫారుక్,బహుజన ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ అలాగే వారి కుటుంబ సభ్యులు లోట్లపల్లి చంద్రకళ, మధు,సావిత్రి,జగదీశ్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# డిజిటల్ అరెస్టుల ఉచ్చులో భారతీయులు రూ.2 వేల కోట్ల నష్టం

**హైదరబాద్:** సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సరికొత్త పంథాలతో మోసగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ తరహా మోసాల కారణంగా ఈ ఏడాది భారతీయులు ఏకంగా రూ. 2 వేల కోట్లు నష్టపోయారని ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు నితిన్ కామత్ వెల్లడించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నితిన్ కామత్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. డిజిటల్ అరెస్టుల పెరుగుదల పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భయాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు ఇలాంటి కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత భారీ మొత్తంలో ప్రజలు డబ్బులు కోల్పోవడం నిజంగా దిగ్భ్రాంతి కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. -డిజిటల్ అరెస్టులు అంటే ఏమిటి? మోసం ఎలా జరుగుతుంది? డిజిటల్ అరెస్ట్ అనేది ఒక కొత్త తరహా సైబర్ మోసం.



ఇందులో మోసగాళ్లు బాధితులకు ఫోన్ చేసి తాము పోలీసులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులమని చెబుతారు. బాధితులు ఏదో నేరం చేశారని, వారిని డిజిటల్‌గా అరెస్ట్ చేశామని నమ్మిస్తారు. అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉండాలంటే వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ఈ మోసగాళ్లు తరచుగా బాధితులను భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడతారు. వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరిస్తారు. కొందరు బాధితులను వీడియో కాల్స్ ద్వారా బెదిరిస్తూ, వారు నిజంగానే పోలీసులమని నమ్మించే ప్రయత్నం చేస్తారు. భయంతో చాలామంది బాధితులు మోసగాళ్లు అడిగినంత డబ్బును ఆన్‌లైన్ ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా చెల్లిస్తారు. -రూ. 2 వేల కోట్ల నష్టం.. తీవ్రమైన హెచ్చరికఈ ఏడాది భారతీయులు డిజిటల్ అరెస్టుల కారణంగా రూ. 2 వేల కోట్లు కోల్పోవడం అనేది ఒక తీవ్రమైన హెచ్చరిక. సైబర్ నేరగాళ్లు ఎంతగా విజృంభిస్తున్నారో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి.

# శిథిలాల కింద సజీవంగా.. మొన్న గర్భిణీ, ఇప్పుడు మరో ఇంట్రస్టింగ్

**మయన్మార్ :** వరుసగా 12 నిమిషాల వ్యవధిలో సంభవించిన భూకంపాలు మయన్మార్ ను, థాయిలాండ్ ను వణికించేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆ భూవిలయం మిగిల్చిన విషాదం అంతా ఇంతా కాదని అంటున్నారు. శిథిలాల కింద తవ్వే కొద్దీ మృతదేహాలు, క్షతగాత్రులు బయట పడుతున్నారని అంటున్నారు. ఫలితంగా.. మయన్మార్ లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. భూకంపం మిగిల్చిన విషాదం నుంచి మయన్మార్, థాయిలాండ్ దేశాలు ఇంకా తేరుకోలేకపోతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారికి, మృతదేహాలను బయటకు తీసే రెస్క్యూ ఆపరేషన్స్ అవిరామంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రాజధాని నేపిడాలోని ఓ భవనం శిథిలాల కింద 26 ఏళ్ల వ్యక్తిని గుర్తించగా.. అతడు ఇప్పటికీ సజీవంగా ఉండటం గమనార్హం. అవును... మార్చి 28న భూకంపం సంభవించగా.. నాటి నుంచి ఓ భవనం శిథిలాల కింద 26 ఏళ్ల వ్యక్తి అలానే ఉన్నాడు. ఈ క్రమంలో తాజాగా ఆ వ్యక్తిని గుర్తించిన రెస్క్యూ సిబ్బంది బయటకు తీసి, ఆస్పత్రికి తరలించారు. ఇక ఇటీవల మాండలేలోని గ్రేట్ వాల్ హోటల్ శిథిలాల నుంచి ఒక గర్భిణీని సజీవంగా బయటకు తీసిన



సంగతి తెలిసిందే. కాగా... వరుస భూకంపాలతో మయన్మార్ కుదేలైపోయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోన్న ఆ దేశాన్ని.. ఇప్పుడు భూవిలయం మరింత కుదిపేసింది. ఈ ప్రకృతి విలయం కారణంగా ఇప్పటివరకూ సుమారు 2,719 మంది మృతి చెందగా.. 4,521 మంది గాయపడ్డారు. మరో 441 మంది ఆచూకీ తెలియరాలేదని అక్కడి సైనిక ప్రభుత్వం వెల్లడించింది. మరోపక్క పొరుగుదేశానికి అండగా నిలిచేందుకు "ఆపరేషన్ బ్రహ్మ" పేరిట భారత్ పెద్ద ఎత్తున సహాయక సామాగ్రిని మయన్మార్ కు చేరవేస్తోంది. ఇదే సమయంలో.. 80 మందితో కూడిన ఎన్.డీ.ఆర్.ఎఫ్. బృందం సహాయక చర్యల్లో పాల్గొంటోంది. భారత్ తో పాటు వివిధ దేశాలు కూడా మయన్మార్ కు సాయాన్ని అందిస్తామని ప్రకటించాయి. ఇక.. ఈ భూకంపం కారణంగా మధ్య, వాయువ్య మయన్మార్ లో మొత్తం 10 వేల భవనాలు కూలిపోవడం లేదా పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ) వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మృతుల సంఖ్య విషయంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించడం లేదా అనే చర్చ తెరపైకి వచ్చింది.

# లోకేశ్ కాబోయే సీఎం.. ఎమ్మెల్యే ఉగ్ర సంచలన వ్యాఖ్యలు

**ప్రకాశం జిల్లా :** ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గంలో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్ పై ప్రశంసలు కురిపించిన ఎమ్మెల్యే తన నియోజకవర్గానికి లోకేశే ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి కూడా లోకేశేనంటూ ప్రకటించి కూటమిలో కల్లోలం రేపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వారిస్తున్నా టీడీపీ ఎమ్మెల్యేలు తమ భావినేతపై ఇలాంటి ప్రకటనలు చేయడంపై జనసేనలో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పిసీ పల్లెలో బుధవారం రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటుకు రిలయన్స్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. దీనివల్ల రాబోయే రోజుల్లో 2.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. అంటే దాదాపు ఒక్కో ప్లాంటు వద్ద కనీసం 500 మంది పనిచేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అంతేకాకుండా ఈ బయో గ్యాస్ ప్లాంట్లకు ఎందుకు పనికిరాని భూములను వాడుతుండటం కూడా రైతులకు ప్రయోజనంగా చెబుతున్నారు. రైతులకు నిరుపయోగంగా ఉన్న భూముల తీసుకుని ఏడాదికి 32 వేల రూపాయలు లీజు చెల్లించేలా



రిలయన్స్ అంగీకరించింది. పూర్తిగా వ్యవసాయ వర్థాలుతో సీబీజీ ప్లాంట్లు పనిచేయడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనంగా చెబుతున్నారు. ఇలాంటి ప్రాజెక్టును తాను అడగకుండానే మంత్రి లోకేశ్ చొరవతో కనిగిరి నియోజకవర్గానికి ఇవ్వడంపై ఉబ్బితబ్బిబైన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తన ఆనందాన్ని దాచుకోలేకపోయారు. పూర్తిగా వెనకబడిన తన నియోజకవర్గానికి భారీ ప్రాజెక్టు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేశ్ తన వరకు తన నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగా కీర్తించారు. తన నియోజకవర్గంలో ఇలాంటి సంబరం జరుపుకుంటానని ఊహించలేదని చెబుతూనే మంత్రి లోకేశ్ త్వరలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించారు. ఎమ్మెల్యే ఉగ్ర వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మరో పదేళ్లు చంద్రబాబే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని కూటమిలోని ప్రధాన భాగస్వామి జనసేన ప్రకటిస్తుండగా,

అందుకు విరుద్ధంగా టీడీపీ నేతలు కాబోయే సీఎం అంటూ లోకేశ్ పేరు ప్రచారంలోకి తేవడం పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. గతంలో లోకేశ్ ను రెండో ఉప ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదనే పెద్ద దుమారం రేపింది. ఆ క్రమంలోనే దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో మంత్రి భరత్ కూడా లోకేశ్ కాబోయే సీఎం అంటూ ప్రకటించారు. ఆ వెంటనే మంత్రి భరత్ కు సీఎం చంద్రబాబు చీవాట్లు పెట్టి విషయం పెద్ది కాకుండా నివారించారు. అయితే ప్రభుత్వంలో నారా లోకేశ్ పాత్ర పెరుగుతుండటం, పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఆయన పాత్ర సుస్పష్టంగా కనిపిస్తుండటంతో టీడీపీ శాసనసభ్యులు లోకేశ్ ను తమ భావినేతగా ప్రకటించేందుకు పోటీ పడుతున్నారని అంటున్నారు.

# ఇది కదా కావాల్సింది.. త్వరలోనే రూ.55వేలకు దిగిరానున్న బంగారం

**అమెరికా :** గత కొన్నాళ్లుగా ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు ఊరటనిచ్చే వార్త ఇది. త్వరలోనే పసిడి ధరలు భారీగా దిగిరానున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 55 వేల స్థాయికి పడిపోయే అవకాశం ఉందని మార్నింగ్ స్టార్ నిపుణుడు జాన్ మిల్స్ జోస్యం చెప్పారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు బంగారం ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ట్రంప్ టారిఫ్‌ల భయాలు, కేంద్ర బ్యాంకుల భారీ కొనుగోళ్లు పసిడికి డిమాండ్‌ను పెంచాయి. అయితే, ఈ పరిస్థితి తాత్కాలికమని, దీర్ఘకాలంలో ధరలు తగ్గుతాయని మిల్స్ విశ్లేషించారు. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర ,150 మధ్య ఉండగా, రాబోయే ఐదేళ్లలో ఇది 38% వరకు పతనమయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా



వేశారు. ధరలు తగ్గడానికి ఆయన మూడు ప్రధాన కారణాలు వివరించారు. మొదటిది, అధిక ధరల కారణంగా బంగారం తవ్వకాలు (మైనింగ్) పెరగనున్నాయి. ఇది మార్కెట్‌లోకి సరఫరాను పెంచి ధరలను తగ్గిస్తుంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది. రెండోది, ప్రస్తుతం భారీగా బంగారం కొంటున్న కేంద్ర బ్యాంకులు, ఆర్థిక పరిస్థితులు కుదుటపడ్డాక అమ్మకాలు చేపట్టే అవకాశం ఉంది. అంతేకాకుండా, డిజిటల్ బంగారం, గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెరుగుతుండటంతో భౌతిక బంగారానికి డిమాండ్ తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక చివరిగా, బంగారం ధరల చారిత్రక ధోరణులను పరిశీలిస్తే ప్రస్తుత ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని మిల్స్ అభిప్రాయపడ్డారు. అయితే, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి ఇతర నిపుణులు మాత్రం రాబోయే రెండేళ్లలో బంగారం ధర ఔన్సుకు 3,500కు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా ఈ ఏడాది చివరి నాటికి 3,300కు చేరుకోవచ్చని అంచనా వేసింది. ఇలా భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, జాన్ మిల్స్ ఆశాకిరణంలాంటిది.


# వైసీపీలో మారాల్సింది ఎవరు.. మార్చేది ఎవరు

**అమరావతి:** అవును వైసీపీ ఇపుడు విపక్షంలో ఉంది. ఎన్నడూ లేని సంక్షోభంలో ఉంది. కేవలం 11 సీట్లు మాత్రమే వైసీపీకి ఈ దఫా దక్కాయి అంటే దారుణమైన ఫలితమే కదా అని అంటున్నారు. అంతే కాదు అసెంబ్లీకి వైసీపీ కనీసం వెళ్ళలేని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. ప్రతిపక్ష హోదా లేకపోవడం వల్ల జగన్ ని పులివెందుల ఎమ్మెల్యే అని ప్రత్యర్థి పార్టీలు పొలిటికల్ ర్యాగింగ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ ఓటమి చెంది పది నెలలు పై దాటుతోంది. మరి పార్టీ పరమైన రిపేర్లు ఉన్నాయా దిద్దుబాట్లు చేసుకుంటున్నారా అన్న చర్చ అయితే ఉంది. జగన్ విషయానికి వస్తే ఆయన ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు అని అంటున్నారు. పార్టీకి అందుబాటులో ఉండాల్సిన వేళ ఆయన ఈ విధంగా చేయడం పట్ల కూడా చర్చ సాగుతోంది. జగన్ మారాలి అని అంటున్న వారూ ఉన్నారు. అయితే ఎట్టకేలకు జగన్ లో కొంత మార్పు అయితే కనిపిస్తోంది అని అంటున్నారు. లోక్ బాడీ ఎన్నికలలో అధికార కూటమిని ఎదిరించి ప్రాణాలు ఒడ్డి మరీ పార్టీని గెలిపించిన వారితో జగన్ భేటీ కావడమే ఈ మార్పు అని అంటున్నారునిజానికి చూస్తే ఇటువంటి సమావేశాలు వైసీపీలో జరిగిన సందర్భాలు అయితే లేవు ఇవన్నీ టీడీపీ లాంటి పార్టీలలో జరుగుతాయి. వైసీపీలో క్యాడర్ లీడర్ ల మధ్య అనుసంధాన ప్రక్రియ కొంచెం కష్టంగానే ఉంటుంది అయితే ఇపుడిపుడే వైసీపీ



అధినాయకత్వం వాస్తవాలను తెలుసుకుంటోంది అని అంటున్నారు. అందుకే పార్టీ కోసం కొమ్ము కాసిన వారిని జగన్ తన వద్దకు పిలిపించుకుని అభినందించడం జరుగుతోంది అని అంటున్నారు. అంతే కాదు ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో హత్యకు గురి అయిన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కూడా తాను వస్తాను అని జగన్ చెప్పడం ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపడం వంటివి నిజంగా ఆహ్వానించతగిన పరిణామాలే అని అంటున్నారు. వైసీపీలో జగనే కీలకం. ఆయనతోనే పార్టీ ఉంది. ఆయన చుట్టూనే పార్టీ అల్లుకుంది. అధికారంలో ఉన్నపుడు కూడా వైసీపీ పెద్దలు అదే చెప్పేవారు. తాము ఎవరిని నిలబెడితే వారే గెలుస్తారు అని కూడా గట్టిగా మాట్లాడేవారు. అంతకు ముందు 2014 నుంచి 2019 మధ్యలో కూడా జగన్ ఒక్కరే జనంలోకి వెళ్ళారు. ఆయనే పోరాటాలు చేశారు. ఆయనే పాదయాత్ర చేశారు. అన్ని నిరసన కార్యక్రమాలలో ఆయనే పాలు పంచుకున్నారు. అలా నిత్యం జనంలో జగన్ ఉండడం వల్లనే పార్టీ కూడా బలంగా మారింది. క్యాడర్ కి లీడర్ కి ఉత్తేజం కలిగింది. కానీ ఇపుడు చూస్తే అధినేత కాకుండా పార్టీ నేతలను జనంలోకి వెళ్ళమంటే ఎలా అన్న చర్చ వస్తోంది. ఒకవేళ వెళ్ళినా వారి వల్ల వచ్చేది పెద్దగా ఏమి ఉంటుంది అని కూడా అంటున్నారు. జగన్ కి ప్రజాదరణ ఉంది. ఆయన మాస్ లీడర్. ఆయనే కూటమి ప్రభుత్వానికి ఎదురొడ్డి జనంలో నిలిస్తేనే ఆయన వెంట క్యాడర్ కూడా పరుగులు తీస్తుంది అని అంటున్నారు. వైసీపీ అధినాయకత్వంలో ఈ మార్పు రావాలని అంటున్నారు అయితే జగన్ కూడా జనంలోకి వెళ్ళాలనే అనుకుంటున్నారు అంటున్నారు. ఒక ఏడాది పాటు అయినా ఈ ప్రభుత్వానికి గడువు ఇచ్చి ఆ మీదట జనంలోకి వెళ్తే ఆ ఇంపాక్ట్ వేరేగా ఉంటుందని ఆయన ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఆ ఆలోచన బాగానే ఉన్నా ఈలోగా అయినా క్యాడర్ వద్దకు వెళ్తూ పార్టీ కోసం ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శిస్తూ ఉంటే కనుక కొంత ఊపు వస్తుందని అంటున్నారు. మరి వైసీపీ హైకమాండ్ ఈ విషయంలో ఏమి ఆలోచిస్తుందో చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# ఆర్ క్రిష్ణయ్య మాదిరిగానే విజయసాయికి కూడానా



**అమరావతి:** బీజేపీ స్ట్రాటజీ బాగుంది. పార్టీలో చేరే వారు ఎవరైనా తమ పదవులు వదులుకుని వస్తే వారికే తిరిగి పార్టీ ఖాతా ద్వారా వచ్చే పదవులు అందించడం అన్నది బీజేపీ వ్యూహంగా ఉంది. ఏపీలో చూస్తే కనుక వైసీపీ నుంచి ఇప్పటికి నలుగురు ఎంపీలు రాజ్యసభ పదవులు వదులుకున్నారు అయితే అందులో మూడు ఖాళీలు భర్తీ జరిగాయి. ఒక్క మోపిదేవి వెంకట రమణ సీటు తప్ప మిగిలిన రెండు సీట్లూ ఎవరైతే వైసీపీ నుంచి ఎంపీలుగా పొందారో వారికే తిరిగి దక్కాయి. అలా బీద మస్తాన్ రావు వైసీపీ నుంచి ఎంపీ అయి తిరిగి టీడీపీలో చేరి అదే పదవి దక్కించుకున్నారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు నెగ్గిన ఆర్ క్రిష్ణయ్య బీజేపీలో చేరి అదే పదవిని దక్కించుకున్నారు. మోపిదేవి పదవి మాత్రం సానా సతీష్ కి వెళ్ళింది ఇక ఇపుడు చూస్తే వైసీపీలో దిగ్గజ నేతగా ఉన్న వి విజయసాయిరెడ్డి ఎంపీ పదవికి రాజీనామా చేసి బయటకు వచ్చారు. అలాగే వైసీపీ నుంచి కూడా తప్పుకున్నారు. దాంతో ఇపుడు ఆయన బీజేపీలో చేరితే ఏపీలో ఖాళీ అయిన ఆ ఒకే ఒక సీటు ఆయనకే తిరిగి ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. మరి కొద్ది రోజులలో కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఈ ఖాళీకి సంబంధించి భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తుంది అని అంటున్నారు. అలా చూసుకుంటే ఈ ఖాళీ బీజేపీకే ఇస్తారు అన్నది ఇప్పటిదాకా వినిపిస్తున్న మాట. ఈ సీటు మీద టీడీపీ జనసేన చూపు ఉన్నప్పటికీ విజయసాయిరెడ్డి రాజీనామా చేసినది కావడం ఆయన బీజేపీ పెద్దలకు అత్యంత సన్నిహితులు కావడంతో ఆ సీటు తామే ఉంచుకోవాలని తమ వారినే పెద్దల సభకు పంపించాలని బీజేపీ ఆలోచిస్తోంది అని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చూస్తే కనుక అనేక పేర్లు కూడా తెర మీదకు వచ్చాయి. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి ఈ ఎంపీ సీటు ఇస్తారని అనుకున్నారు. అలా కాదు అని విశాఖకు చెందిన మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి ఇస్తారు అని కూడా అనుకున్నారు. కానీ ఇపుడు మరో కొత్త ప్రచారం ఏమిటి అంటే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన సీటు తిరిగి ఆయనే ఇచ్చి రాజ్యసభకు పంపుతారు అని. అందుకే బీజేపీలోకి విజయ సాయిరెడ్డి చేరుతున్నారని అది కూడా ఈ ఎన్నికల నోటిఫికేషన్ రాకుండానే అన్నది ఢిల్లీ వర్గాల ద్వారా వినిపిస్తున్న విషయం. అయితే విజయసాయిరెడ్డి అభ్యర్థిత్వాన్ని టీడీపీ కూటమి ఆమోదిస్తుందా అన్నదే చర్చగా ఉంది. విజయసాయిరెడ్డి నిన్నటి దాకా ప్రత్యర్థి. జగన్ తరువాత అంతలా ఆయన మీద విమర్శలు చేస్తూ వచ్చిన టీడీపీ ఇపుడు తమ మద్దతుతో ఆయనను పెద్దల సభకు పంపుతుందా అన్నదే చర్చ. అయితే విజయసాయిరెడ్డి జగన్ అండ్ కోటరీ మీద విమర్శల జోరుని పెంచడం ద్వారా కూటమి పెద్దల మనసు చూరగొన్నారని కూడా అంటున్నారు. ఒక ఏపీలో లిక్కర్ స్కాం విషయంలో తెర వెనక పెద్దలు ఎవరో ఆయన చూచాయగా విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ చెప్పారని అంటున్నారు. అలా ఆయనను కనుక కూటమి వైపు తెచ్చుకుంటే వైసీపీ ఒంటి స్తంభం మేడను ష్యూర్ గా గురి పెట్టి కొట్టవచ్చు అన్న లెక్కలు కూడా ఉన్నాయని అంటున్నారు. ఇక చూస్తే ఎంపీ పదవికి రాజీనామా చేసిన సందర్భంలో విజయసాయిరెడ్డి తనకు చంద్రబాబుతో వ్యక్తిగతంగా ఏమీ లేదని చెప్పేశారు. రాజకీయంగానే విమర్శలు తప్ప తమ మధ్య ఏమీ లేదని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ తనకు స్నేహి తుడని ఆయన చెప్పు కున్నారు. సో ఆ విధంగా చూసుకుంటే కనుక విజయసాయిరెడ్డి ఎంపీ అభ్యర్థిత్వానికి ఎవరికీ అభ్యం తరాలు ఉండవనే అంటున్నారు. ఇక బీజేపీ ఆర్ క్రిష్ణయ్యకు ఎంపీ పదవి ఇచ్చింది తెలంగాణాలో పార్టీని బలోపేతం చేయ ాడానికి బీసీలను ఆకట్టుకోవడానికి అన్నది తెలిసిందే. విజయసాయిరెడ్డికి పదవి ఇస్తే కనుక ఏపీలో బీజేపీ పుంజుకోవడానికి ఆస్కారం ఉంటుందని పైగా ఆయన వైసీపీలో నిన్నటిదాకా ఉన్నారు కాబట్టి అటు నుంచి చేరికలకు మార్గం సుగమం అవుతుందని లెక్కలు కూడా ఉండొచ్చు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఏపీలో ఖాళీ అవుతున్న సాగుతోంది.

# 8 గంటల పాటు కొడాలి నానికి బైపాస్ సర్జరీ

**గుడివాడ:** మాజీ మంత్రి, గుడివాడ శాసనసభ్యుడు కొడాలి నానికి ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో గుండె బైపాస్ సర్జరీ బుధవారం ప్రారంభమైంది. కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన గత వారం ఛాతీలో నొప్పి రావడంతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన గుండెలోని మూడు కవాటాల్లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీంతో వైద్యుల సూచన మేరకు ముంబై ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ కొద్దిసేపటి క్రితం ముంబైలో ఆయనకు బైపాస్ సర్జరీ ప్రారంభమైంది. ఈ సమయంలో వైద్యులు కీలక సమాచారం అందించగా, గుడివాడలోని ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో కొడాలి నానికి బైపాస్ సర్జరీ కొనసాగుతోంది. దాదాపు ఎనిమిది గంటల పాటు ఈ శస్త్రచికిత్స జరిగే అవకాశం ఉందని వైద్యులు చెప్పినట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు. కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ఆరా తీస్తున్నారు. ఈ ఉదయం ఆయన నాని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బైపాస్ సర్జరీ అనంతరం నాని పూర్తిగా కోలుకుంటారని వైద్యులు భరోసా ఇచ్చినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం అస్వస్థతకు గురైన



కొడాలి నానికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించగా, ఆయన గుండెలోని మూడు కవాటాల్లో సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. తొలుత స్టంట్స్ వేయాలని భావించినప్పటికీ, మూడు వాల్వ్‌లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేయాలని నిర్ణయించారు. దీంతో కొడాలి నానిని ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించారు. 2024 ఎన్నికలకు ముందు నుంచే ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లో తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. గత వారం ఛాతీలో నొప్పి రావడంతో ఏఐజీ ఆస్పత్రిలో చేరగా, అక్కడ నిర్వహించిన పరీక్షల్లో గుండెలోని మూడు కవాటాల్లో తీవ్రమైన బ్లాకులు ఉన్నట్లు గుర్తించారు. ఈ సమస్యకు బైపాస్ సర్జరీ చేయడమే సరైన మార్గమని వైద్యులు స్పష్టం చేశారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లాడిన సమయంలో వెంటనే సర్జరీ చేయించాలని సూచించినట్లు తెలుస్తోంది.

వైద్యుల సూచన మేరకు ముంబైలో బైపాస్ సర్జరీ చేయించుకోవాలని కొడాలి నాని నిర్ణయించుకున్నారు. దీంతో ఆయనను బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో కుటుంబ సభ్యులు ముంబైకి తరలించారు. ప్రస్తుతం డాక్టర్ రమాకాంత్ పాండే ఆధ్వర్యంలో ఆయనకు శస్త్రచికిత్స జరుగుతోంది. డాక్టర్ పాండే గతంలో దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణతో పాటు పలువురికి విజయవంతంగా బైపాస్ సర్జరీలు నిర్వహించారు.

కాగా కొడాలి నాని ఆరోగ్యంపై మాజీ సీఎం జగన్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, ఆయనకు మనోధైర్యాన్ని అందిస్తున్నారు. సర్జరీ అనంతరం కొడాలి నాని దాదాపు రెండు నెలల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా గుడివాడలో కొడాలి నాని అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేస్తున్నారు. నానికి జరుగుతున్న సర్జరీ విజయవంతం కావాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని అభిమానులు ఆకాంక్షి స్తున్నారు. ఈ మేరకు గుడివాడలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# పుతిన్ ఆటలో ట్రంప్ క్లీన్ బౌల్డ్

**అమెరికా :**పుతిన్ ఆటలో ట్రంప్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.. నిజంగా నిజమే ఇదీ.. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మూడు నెలలు గడిచాయి. ఈ స్వల్ప కాలంలోనే ఆయన అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమ వలసలపై కఠినంగా వ్యవహరించడం, ప్రపంచ దేశాలపై సుంకాలను విధించడం వంటి చర్యలు ఆయన విధానాలకు అద్దం పట్టాయి. ఎన్నికల సమయంలో తాను అధికారంలోకి వస్తే యుద్ధాలను ఆపేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే, ఆయన ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలించలేదు. ముఖ్యంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ సంబంధాల ద్వారా తన లక్ష్యాలను నెరవేర్చుకోవడంపై ట్రంప్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌ను బేషరతుగా లొంగిపోవాలని ఒప్పించే ప్రయత్నం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా చర్చలు జరిపారు. అయితే, పుతిన్ పెడుతున్న షరతులు అమెరికాకు ఆమోదయోగ్యంగా లేవు.ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా వ్యూహాత్మక పైచేయి సాధించింది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పటి నుండి, పుతిన్ ఉక్రెయిన్‌ను తన ప్రభావంలో ఉంచుకోవడం, విస్తరణను అడ్డుకోవడం, ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని బలహీనపరచడం వంటి లక్ష్యాలను కలిగి ఉన్నాడు. 2025లో ట్రంప్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలని భావించి పుతిన్‌తో చర్చలు ప్రారంభించారు. 2025 ఫిబ్రవరి 12న జరిగిన ఒక ఫోన్ సంభాషణలో, ట్రంప్ యుద్ధాన్ని ఆపడానికి ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించారు. అయితే పుతిన్ తన షరతులను నెగ్గించుకున్నారు. ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత ప్రాంతాలను వదులుకోవడం 'అసాధ్యం' అని ట్రంప్ బృందం అంగీకరించడం , సభ్యత్వాన్ని విరమించుకోవాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తేవడం వంటివి పుతిన్ లక్ష్యాలకు అనుగుణంగా జరిగాయి.ట్రంప్ విదేశాంగ విధానం రష్యాకు అనుకూలంగా మారింది. ట్రంప్ ఎల్లప్పుడూ పుతిన్‌ను వ్యక్తిగతంగా గౌరవించారు. అతన్ని 'తెలివైన' మరియు 'ప్రాగ్మాటిక్' నాయకుడిగా అభివర్ణించారు. 2025లో ఆయన అధ్యక్ష పదవి ప్రారంభమైన తరువాత, ట్రంప్ అమెరికా విదేశాంగ విధానాన్ని రష్యాకు అనుకూలంగా మార్చారు. ఉదాహరణకు, ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేయడం, సంబంధాలను బలహీనపరచడం.. రష్యాతో ఆర్థిక ఒప్పందాలను ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయాలు పుతిన్‌కు అమెరికా నుండి ఒత్తిడిని తగ్గించాయి. అతని ఆర్థిక, రాజకీయ స్థితిని బలపరిచాయి. మార్చి 18న జరిగిన రెండవ సంభాషణలో, ట్రంప్ - పుతిన్ ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ద్వైపాక్షిక చర్చలను కొనసాగించాలని నిర్ణయించారు. ఇది యూరప్ , ఉక్రెయిన్‌ను ఒంటరిగా వదిలివేసే ఒది.పుతిన్ తన



దౌత్యపరమైన తెలివితేటలతో ట్రంప్‌ను అధిగమించారు. ట్రంప్‌కు త్వరగా విజయం సాధించాలనే కోరిక.. 'డీల్‌మేకర్' అనే ఇమేజ్‌ను పుతిన్ తన ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు. ట్రంప్ ఎన్నికల ప్రచారంలో యుద్ధాన్ని '24 గంటల్లో' ముగించగలనని చెప్పినప్పటికీ, పుతిన్ చర్చలను ఆలస్యం చేస్తూ తన షరతులను బలంగా విధించారు. మార్చిలో జరిగిన చర్చలలో, పుతిన్ పూర్తి స్థాయిలో కాల్పుల విరమణకు బదులుగా కేవలం శక్తి మౌలిక సదుపాయాలపై దాడులను 30 రోజుల పాటు నిలిపివేయడానికి మాత్రమే అంగీకరించారు. ఇది ట్రంప్ ఆశించిన దానికంటే చాలా తక్కువ. ఈ విధంగా, పుతిన్ ట్రంప్‌ను తన వ్యూహంలో భాగంగా మార్చుకున్నారు. అతని తొందరపాటు స్వభావాన్ని తన లాభం కోసం ఉపయోగించుకున్నారు.

ట్రంప్‌తో సంబంధాల ద్వారా పుతిన్ రష్యాను మళ్లీ ప్రపంచ శక్తిగా నిలబెట్టారు. ట్రంప్ రష్యాను తిరిగి చేర్చాలని సూచించడం, ఆర్థిక ఆంక్షలను సడలించడం.. మధ్యప్రాచ్యంలో రష్యా పాత్రను గుర్తించడం వంటివి పుతిన్‌కు పెద్ద విజయాలుగా చెప్పవచ్చు. ఈ చర్యలు రష్యాను అంతర్జాతీయంగా ఒంటరిగా ఉంచే ప్రయత్నాలను బలహీనపరిచాయి. బైడెన్ పరిపాలన దీనిని గట్టిగా అమలు చేసింది. పుతిన్ సాధించిన విజయాన్ని కేవలం సైనిక విజయం కంటే రాజకీయ , దౌత్యపరమైన విజయంగా చూడాలి. ట్రంప్ యొక్క రష్యా-అనుకూల విధానాలు, ఉక్రెయిన్‌పై ఒత్తిడి , చర్చలలో పుతిన్ షరతులను అంగీకరించడం ద్వారా, పుతిన్ తన దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించారు. ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలనే ఆశతో పుతిన్‌తో సన్నిహితంగా పనిచేసినప్పటికీ, చివరికి రష్యా ఆధిపత్యాన్ని బలపరిచే ఒప్పందాలకు దారితీసేలా చేశారు. ఈ విధంగా, పుతిన్ తన వ్యూహాత్మక తెలివితో చెప్పవచ్చు.


# భూముల వ్యవహారం రంగంలోకి కేంద్రం.. ఏం జరుగనుంది



**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలోని అత్యంత విలువైన ప్రాంతమైన గచ్చిబౌలిలోని కంచ ప్రాంతంలో ఉన్న 400 ఎకరాల భూముల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ భూములను పరిరక్షించాలంటూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు గత కొంతకాలంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు. ఈ అంశం జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఈ వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి సారించింది. కంచ గచ్చిబౌలి భూములపై సమగ్రమైన వాస్తవ నివేదికను పంపాల్సిందిగా తెలంగాణ అటవీ శాఖను తాజాగా ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం అందించింది.- కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని సూచనఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. న్యాయస్థానాలు ఇప్పటికే వెలువరించిన తీర్పులను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ఈ వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, అటవీ చట్టాలకు లోబడి తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ వివాదాస్పద భూమికి సంబంధించిన పూర్తి స్థాయి వాస్తవ నివేదికను, ఇప్పటివరకు తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ఈ వ్యవహారంపై కేంద్రం ఎంత సీరియస్‌గా ఉందో స్పష్టమవుతోంది.- విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులోనూ చర్చగత కొంతకాలంగా హెచ్‌సీయూ విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాలు ఈ 400 ఎకరాల భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ భూములు పచ్చని అడవి ప్రాంతమని, వీటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వారు వాదిస్తున్నారు. విశ్వవిద్యాలయానికి చెందిన ఈ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశం రాష్ట్ర స్థాయిలో రాజకీయంగానూ వేడిని రాజేసింది. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన పార్లమెంటు సభ్యులు ఈ అంశాన్ని పార్లమెంటు ఉభయ సభల్లోనూ లేవనెత్తారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించక తప్పలేదు.- కేంద్రం ఆదేశాలతో కదలిక వస్తుందా?కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ తెలంగాణ అటవీ శాఖను వాస్తవ నివేదిక కోరడం ఈ వ్యవహారంలో ఒక కీలక పరిణామంగా చూడవచ్చు. కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. న్యాయస్థానాల తీర్పులు, అటవీ చట్టాల ప్రకారం ఈ భూముల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.మొత్తానికి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం కేంద్ర ప్రభుత్వ జోక్యంతో కొత్త మలుపు తిరిగింది. విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల ఒత్తిడి, పార్లమెంటులో చర్చల నేపథ్యంలో కేంద్రం స్పందించడం ఈ అంశానికి మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. రానున్న రోజుల్లో ఈ వ్యవహారం ఎలా ముందుకు సాగుతుందో చూడాల్సి ఉంది.

# ఎలన్ మస్క్ టాప్.. ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ నంబర్ 1

**అమెరికా :**ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక విడుదల చేసిన ప్రపంచ సంపన్నుల జాబితాలో మరోసారి ఎలాన్ మస్క్ తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. గతేడాది కంటే ఏకంగా 147 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకుని, మొత్తం 342 బిలియన్ డాలర్ల నికర విలువతో మస్క్ ఈ జాబితాలో మొదటి స్థానాన్ని దక్కించు కున్నారు. ఈ పరిణామం కేవలం ఒక వ్యక్తి సాధించిన ఆర్థిక విజయం మాత్రమే కాదు.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న కీలక మార్పులకు, అమెరికా యొక్క ఆర్థిక శక్తికి నిదర్శనంగా నిలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్యను పరిశీలిస్తే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు 902 మంది బిలియనీర్లతో మొదటి స్థానంలో ఉంది. చైనా 516 మంది బిలియనీర్లతో రెండవ స్థానంలో ఉండగా, భారతదేశం 205 మంది బిలియనీర్లతో మూడవ స్థానంలో నిలిచింది.భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థాన ంలో ఉన్నారు. తద్వారా ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన భారతీయుడిగా ఆయన కొనసా గుతున్నారు. మరోవైపు, గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆయన ఆసియాలో నాల్గవ అత్యంత ధనవంతుడు. భారతదేశంలో రెండవ అత్యంత ధనవంతుడు.ఇతర ఆసియా బిలియనీర్లలో చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో 23వ స్థానంలోనూ, జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలోనూ ఉన్నారు.ఈ సంవత్సరం ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 288 మంది కొత్తవారు చేరారు. వారిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్



స్క్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు), మరియు హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్లు) వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, ఈ కొత్తవారిలో హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) అత్యంత సంపన్నురాలు. జిమ్ సైమన్స్ గత ఏడాది మేలో మరణించారు.- మస్క్ సంపద పెరుగుదలకు కారణాలేమిటి?ఎలాన్ మస్క్ సంపద ఒక్క ఏడాదిలోనే ఊహించని స్థాయిలో పెరగడానికి అనేక కారణాలున్నాయి. ప్రధానంగా ఆయన సారథ్యం వహిస్తున్న టెస్లా , స్పేస్‌ఎక్స్ కంపెనీల అద్భుతమైన పనితీరు ఇందుకు దోహదపడింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో తిరుగులేని శక్తిగా ఎదిగిన టెస్లా, ప్రపంచవ్యాప్తంగా తన మార్కెట్‌ను విస్తరించుకుంటూ పోతోంది. పర్యావరణ అనుకూలమైన రవాణాకు పెరుగుతున్న డిమాండ్‌ను టెస్లా సమర్థంగా అందిపుచ్చుకుంటోంది. దీంతో కంపెనీ షేర్ల విలువ ఆకాశాన్నంటింది.మరోవైపు స్పేస్‌ఎక్స్ అంతరిక్ష పరిశోధన, ప్రయోగ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. తక్కువ ఖర్చుతో రాకెట్లను ప్రయోగించగల సామర్థ్యం, పునర్వినియోగ రాకెట్ల అభివృద్ధి వంటి అంశాలు స్పేస్‌ఎక్స్‌ను ఈ రంగంలో తిరుగులేని శక్తిగా మార్చాయి. ఇటీవల స్పేస్‌ఎక్స్ చేపట్టిన అనేక విజయవంతమైన ప్రయోగాలు, భవిష్యత్తులో అంతరిక్ష పర్యాటకం .. ఇతర అంతరిక్ష సంబంధిత వ్యాపారాలపై ఉన్న అంచనాలను పెంచాయి. ఈ పరిణామాలన్నీ మస్క్ సంపద వృద్ధికి గణనీయంగా తోడ్పడ్డాయి. వీటితో పాటు మస్క్ ఇతర వ్యాపారాలు.. పెట్టుబడులు కూడా ఆయన సంపదను పెంచడంలో తమ వంతు పాత్ర పోషించాయి. ఆయన ఆలోచనలు, ఆవిష్కరణలపై ఉన్న నమ్మకం పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.- అమెరికా - బిలియనీర్ల కేంద్రం:ఫోర్బ్స్ జాబితాలో అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఏకంగా 902 మంది బిలియనీర్లతో అమెరికా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో బిలియనీర్లు ఉన్న దేశంగా నిలిచింది. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థ యొక్క శక్తిని, ఇక్కడ వ్యాపారాలకు ఉన్న అనుకూలమైన వాతావరణాన్ని తెలియజేస్తోంది. అమెరికాలో సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు పెద్దపీట వేయడం, బలమైన పెట్టుబడి వ్యవస్థ ఉండటం వంటి కారణాల వల్ల ఎక్కువ మంది సంపన్నులు ఇక్కడ కేంద్రీకృతమయ్యారు. ప్రపంచంలోని అనేక విజయవంతమైన టెక్ కంపెనీలు అమెరికాలోనే ఉన్నాయి. ఈ కంపెనీలు భారీగా లాభాలు ఆర్జించడమే కాకుండా, అనేక మందిని బిలియనీర్లుగా మార్చాయి.అయితే, ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఇంత పెద్ద సంఖ్యలో సంపన్నులు ఉండటం దేశ ఆర్థిక వ్యవస్థకు మంచిదేనా? ఒకవైపు ఇది ఆర్థికాభివృద్ధికి సూచికగా కనిపించినప్పటికీ, ఉంది.

## సునామీ ముప్పుతో వణుకుతున్న జపాన్.. 3లక్షల మంది ప్రాణాలకు ప్రమాదం


**జపాన్ :**జపాన్‌ను అతి త్వరలో భారీ భూకంపం ముంచెత్తే ప్రమాదం ఉందని నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తు సంభవిస్తే దాదాపు 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జపాన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ భూకంపం కేవలం ప్రాణనష్టాన్నే కాకుండా, భారీ విధ్వంసానికి కూడా దారితీస్తుందని, సునామీలు సంభవించి దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భూకంపం సంభవించిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇప్పటికే అన్ని అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచారు. ఇటీవలే మయన్మార్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేస్తూ, జపాన్ కూడా అలాంటి పరిస్థితిని ఎదుర్కోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని నిపుణులు నొక్కి చెబుతున్నారు.ఈ నేపథ్యంలో జపాన్ ప్రభుత్వం ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తోంది. భూకంపం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది.



ముఖ్యంగా తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, సునామీ హెచ్చరికలు జారీ చేసిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.జపాన్‌లో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. అయితే, రానున్న భూకంపం తీవ్రత చాలా ఎక్కువగా ఉండొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. టెక్టోనిక్ ప్లేట్ల కదలికల కారణంగా ఈ ప్రమాదం పొంచి ఉందని వారు వివరిస్తున్నారు. గతంలో వచ్చిన భారీ భూకంపాల వల్ల జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈసారి మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజలు భయాందోళన చెందకుండా, ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని భరోసా ఇస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని, అత్యవసర కిట్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని, అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం యువతిపై దాడి, అడ్డొచ్చిన తల్లి హత్య

**విశాఖపట్నం :**విశాఖపట్నం జిల్లా మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్ లో ఒక యువతి పైన, ఆమె తల్లి పైన ఒక ఉన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ప్రేమ పేరుతో యువతిపైన దాడి చేసిన వ్యక్తి అడ్డొచ్చిన తల్లిని కూడా హతమార్చాడు. మధురవాడలో గత కొంతకాలంగా నవీన్ అనే వ్యక్తి దీపిక అనే యువతిని ప్రేమిస్తున్నానని వేధింపులకు పాల్పడుతున్నాడు. అయితే దీపిక నవీన్ ప్రేమను నిరాకరించింది.ప్రేమ పేరుతో యువతిపైన, ఆమె తల్లిపైన దాడిదీంతో ఈరోజు మధ్యాహ్నం దీపిక ఇంటికి నేరుగా వెళ్లిన నవీన్ ఆమెపైన దాడికి పాల్పడ్డాడు. దీపిక పైన, ఆమె తల్లి పైన విచక్షణ రహితంగా కత్తితో దాడి చేశాడు. దీపిక గొంతు కట్ చేసిన నవీన్, ఈ దాడిలో అడ్డొచ్చిన యువతి తల్లి లక్ష్మీ పైన కూడా దాడి చేశాడు. దీంతో ప్రేమోన్మాది దాడిలో యువతి తల్లి లక్ష్మీ మృతి చెందింది.ప్రస్తుతం నవీన్ పరారీలో ఉన్నాడు. శ్రీకాకుళంలో నవీన్ సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు, నవీన్ ను పట్టుకున్నట్లు సమాచారం. నవీన్ ను



పట్టుకోవడానికి శ్రీకాకుళానికి ఒక ప్రత్యేకబృందాన్ని పంపించారు. శ్రీకా కుళంలో నిందితుడు బూర్జ మండలంలో అదుపులోకి తీసుకున్నట్టు సిపి బాగ్చి తెలిపారు. అయితే వీరిద్దరి ప్రేమవ్యవహారం ఇరు కుటుంబాలకు తెలుసని పెళ్లి కూడా చేయాలని భావించారని, కానీ అబ్బాయి ప్రవర్తన నచ్చక మళ్లీ విరమించుకున్నారని సీపీ తెలిపారు.దీపికకు ఆస్పత్రిలో చికిత్స, తల్లి మృతిఇక ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరిస్తున్న విశాఖ సిపి ఈ కేసును చాలా సీరియస్ గా తీసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమోన్మాది దాడిలో గొంతు కట్ అయిన దీపికను స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రేమోన్మాది దాడి ఘటనలో దీపిక తల్లి లక్ష్మీ మృతిచెందగా , యువతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇక విశాఖలో ప్రేమోన్మాది దాడి చేసిన ఘటన పైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.చంద్రబాబు, హోం మంత్రి ఏమన్నారంటేబాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. దాడిని అడ్డుకునే క్రమంలో దీపిక తల్లి ప్రాణాలు కోల్పోవడం విచారకరమని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా ప్రేమోన్మాది దాడి ఘటన పైన ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చీ తో ఫోన్లో మాట్లాడిన వంగలపూడి అనిత బాధితురాలి ఆరోగ్య పరిస్థితి పైన ఆరా తీశారు.దీపికకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్టు వార్తలు వస్తున్న క్రమంలో పోలీసులు యువతికి చికిత్స జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఏసీలు వాడుతున్నారా కరెంట్ బిల్ తక్కువ రావాలంటే ఇలా చెయ్యండి

**హైదరాబాద్ :**ఈసారి ఎండలు మండుతాయని వాతావరణ శాఖాదికారులు చెప్పారు. ఇప్పటికే విపరీతమైన ఎండలు రెండు తెలుగు రాష్ట్రాలలో నమోదవుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. ఉదయం 10 దాటిన తర్వాత బయటికి వెళితే చెమటతో, ఉక్కపోతతో భరించలేని పరిస్థితి ఉంటుంది. ఎండ తీవ్రతను తట్టుకోలేని వారందరూ ఇంట్లో ఏసీల ముందు, కూలర్ల ముందు కూర్చుని సేద తీరుతున్నారు.ఏసీలు వాడుతున్నారా? కరెంట్ బిల్ తక్కువ రావాలంటే చిట్కాలుఅయితే అస్తమానం ఏసీలు, కూలర్లు వాడడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందనే ఇబ్బంది కూడా ఉంటుంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ఏసీల వాడకం కొనసాగుతుంది. అయితే ఎండల దెబ్బకు ఏసీ ఉపయోగించినప్పటికీ, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ కరెంటు బిల్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఏసీలు వాడుతున్నా తక్కువ కరెంట్ బిల్ రావాలంటే ఏం చెయ్యాలో తెలుసుకుందాం.



చలికాలం ఏసీని ఉపయె ాగించనివారు, చాలాకాలం తర్వాత ఎండాకాలం రాగానే ఏసీలను వినియోగంలోకి తెస్తున్నారు. అయితే ఏసీలను ఉపయోగించే ముందు ఒకసారి కచ్చితంగా వాటిని సర్వీసింగ్ చేయించాలి. మరీ 10 సంవత్సరాలు దాటిన పాత ఏసీలు వినియోగిస్తే కరెంటు బిల్లులు కూడా ఎక్కువ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఏసీ మెకానిక్ ల తో ఒకసారి ఏసీలను చెక్ చేయించి వారి సలహా మేరకు ఉపయోగించుకోవడం మంచిది.రూమ్ టెంపరేచర్ విషయంలో జాగ్రత్తపాత ఏసీలు బాగా కరెంట్ బిల్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరెంట్ వినియోగం తక్కువ ఉండే ఏసీలను కొనుగోలు చేసుకుంటే మంచిది. ఇక ఎండలో చల్లదనం కోసం చాలామంది రూమ్ టెంపరేచర్ 16 డిగ్రీల సెల్సియస్ వద్ద పెట్టుకుంటారు. అది ఏమాత్రం మంచిది కాదు. దీనివల్ల ఏసీ కంప్రెషర్ పనిచేయడానికి అదనంగా కరెంటు తీసుకుంటుంది. దీనివల్ల కరెంట్ బిల్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.గది విషయంలో ఇలా చెయ్యండిఏసీ వినియోగించేవారు ఎప్పుడూ 24 డిగ్రీలు, 25 డిగ్రీల సెల్సియస్ వద్ద మాత్రమే పెట్టుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాదు ఆటో మోడ్ ఉపయోగించినప్పుడు, గది చల్లబడగానే కంప్రెషర్ దానికదే ఆఫ్ అవుతుంది. అప్పుడే కరెంట్ బిల్ తక్కువగా వస్తుంది. కరెంట్ బిల్ తక్కువ రావాలంటే ఏసీ ఉన్న గది విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అది సూర్యకాంతికి డైరెక్ట్ గా లేకుండా చూసుకోవాలి.

ఏసీ ఉన్న గదిలో షెల్ఫ్ లు ఓపెన్ గా లేకుండా, ఎక్కువ ఇనుప వస్తువులు లేకుండా చూసుకోవాలి. ఇక ఈ తరహా జాగ్రత్తలు తీసుకుంటే మనం ఏసీ ఉపయోగించినా పవర్ తక్కువగా తీసుకుంటుంది. గది త్వరగా చల్లబడుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరిగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷-కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# యాప్రాల్ లో బాక్స్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, ఏప్రిల్ 02 , :** నేరేడ్మెట్ డివిజన్ యాప్రాల్ ఎంప్లాయిస్ కాలనీ లో బాక్స్ డ్రైనేజ్ పనులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముంపు ఉన్న ప్రాంతాల్లో ముంపు నివారణకు జీహెచ్ఎంసీ డ్రైన్ బాక్స్ నిర్మాణాలు చేపడుతుందన్నారు. నేరేడ్మెట్ డివిజన్‌లోని ఎంప్లాయిస్ కాలనీ నుంచి సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌కి 2 ఏళ్ల క్రితం పెట్టిన బాక్స్ డ్రైన్ పనులకు అనుమతి రావడంతో, 6.2 కోట్లు ఎన్డీపీ కింద ఇవ్వాలన్నారు. గతంలో ఎస్ఎన్డీపీ కింద 40 కోట్లతో యాప్రాల్‌లో పనులు పూర్తి చేసి యాప్రాల్‌కి వర్షాకాలంలో 20 సంవత్సరాల నుంచి పెద్ద సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ పనులు కుడా పూర్తి అయిపోతే ఇక్కడ కాలనీ వాళ్ళకి కూడా వర్ష కాలం ఎలాంటి ఇబ్బంది ఉండదు అని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీ సభ్యులు , పార్టీ సభ్యులు హాజరయ్యారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

## పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
## నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
## పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 2:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు.

# రాజమండ్రి చిత్ర లేఖనంపై బాబు సంతకం

**అమరావతి,ఏప్రిల్ 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజముండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, 'అమరావతి' అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి తన కుంచెతో రంగులు వేశారు . ఆయన పాల్గొనడం రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వానికి కలిగి ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎన్‌డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు-, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు.

# ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

**అమరావతి,ఏప్రిల్ 2:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు.

# మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్ 2:** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎ÷-లానర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ఎ÷-లాన్ ఖరారయ్యే వరకు, కమిటీ- క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

# ఖాళీ జాగాలో చెట్లు పెరుగుతే అడవి అవుతుందా

## హెచ్‌సియూ భూముల్లో ఇంచు కూడా తీసుకోలే: జూపల్లి

**హైదరాబాద్,ఏప్రిల్ 2:** సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్‌సీయూలో చెట్లు- పెరిగితే అడవి అయిపోతుందా అని ప్రశ్నించారు. ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు- పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీ-కి ఇచ్చారని తెలిపారు.

# జంతు సంరక్షణ సామాజిక బాధ్యత..

## డీఎస్‌పీసీఏ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్ 2:** జంతు సంరక్షణ అనేది సామాజిక బాధ్యత అని, జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ?కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన బుధవారం జంతువులపై క్రూరత్వ నివారణ జిల్లా సొసైటీ సర్వసభ్య సమావేశం వర్చువల్‌గా జరిగింది. తొలుత జిల్లా సొసైటీ-లో ప్రగతిశీల రైతులు ఎ.శ్రీపద్మ, వి.రవికుమార్‌ల సభ్యత్వానికి సమావేశం ఆమోదం తెలిపింది. అనంతరం జిల్లా పరిధిలో జంతు సంరక్షణకు తీసుకుంటు-న్న చర్యలు, వేసవి కార్యాచరణ, వీధి కుక్కలు-జనన నియంత్రణ కార్యక్రమం అమలు, యాంటీ- ర్యాబిస్ వ్యాక్సినేషన్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జంతువులపై క్రూరత్వ నివారణ జిల్లా సొసైటీ- సభ్యుల సమష్టి కృషితో జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం పటిష్ట అమలుకు కృషిచేయడం జరుగుతోందన్నారు.

విజయవాడ నుంచి 10-15 కి.మీ.లోపు జిల్లా ఎస్‌పీసీఏ యానిమల్ షెల్టర్ (గోశా) ఏర్పాటు-కు ఎకరా స్థలాన్ని గుర్తించాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. వేసవి నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయంతో అన్ని ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఇప్పటికే ఉన్నవాటికి ఏవైనా మరమ్మతులు అవసరమైతే యుద్ధప్రాతిపదికన చేసి, వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీరాజ్, డ్వామా, పశు సంవర్థక శాఖల అధికారులను ఆదేశించారు. భారత జంతు సంక్షేమ బోర్డు (ఏడబ్ల్యూబీఐ) మార్గదర్శకాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్-2023 ప్రకారం జిల్లాలో వీధి కుక్కల సంతాన నియంత్రణ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. నెలకు సగటు-న 1,100 ఏబీసీ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 211 కెన్నెళ్లు అందుబాటు-లో ఉన్నాయని, మరో 100 కెన్నెళ్ల నిర్మాణం పూర్తయి వినియోగానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# పేదలకు ఇళ్లస్థలాలు - అభివృద్ధి లక్ష్యంగా బాబు కృషి - మంత్రి బాలవీరాంజనేయస్వామి

**అమరావతి,ఏప్రిల్2:** పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమి ఇళ్ల స్థలాల కోసం ఇస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు తరిమేశారు... సీఎం చంద్రబాబు తిరిగి రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని వెల్లడించారు.. ఇక, ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారి అందరికీ తల్లికి వందనం ఇస్తామని స్పష్టం చేశారు.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపిన ఆయన.. జలజీవన్ మిషన్ ని గత ప్రభుత్వంలో దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ జలజీవన్ మిషన్ ని గాడిలో పెట్టారని తెలిపారు..

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రామగుండం సీపీ



**ఓదెల: ఏప్రిల్ 2** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన రామగుండం సీపీ, ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు.వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసు కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధి తులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ, ఎస్సై రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. సమస్యత్మక గ్రామాల సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్సై ని అడిగి తెలిసుకోవడం జరిగింది. స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి చూపాలని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

**స్టాక్ రిజిస్టర్ లను తనిఖి చేసిన ఎంఆర్ఓ**

**కౌటాల:ఏప్రిల్ 02,**



:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం మొగడ్ ధగాడ్ గ్రామంలోని డిఆర్డిపో రేషన్ షాపు లో సన్న బియ్యం పంపిణీ చేసిన మండల తహసీల్దార్ ఇందారపు పుష్పలత. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. దాంట్లో భాగంగా మండలం లోని వివిధ రేషన్ షాపులలో పంపిణీ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ ప్రారంభించారు. ప్రజలకు సరఫరా చేస్తున్నా తీరును పరిశీలించారు, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఎలాంటి సమస్య రాకుండ సక్రమంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.

# మేకల నాగిరెడ్డి, వద్ది రెడ్డి రవీందర్ రెడ్డి,చిత్రపటాలకు పూలమాలలు వేసి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**గుర్రంపోడు ఏప్రిల్ 2**

:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని వద్ది రెడ్డి గూడెం గ్రామంలో మేకల నాగిరెడ్డి వద్ది రెడ్డి రవీందర్ రెడ్డి వారి కుటుంబాలను బుధవారం పరామర్శించి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, ఇనుపాముల రామారావు, కోనూరు సైదిరెడ్డి, రాములు,సిరాజ్, వనమాల మహేందర్, నాగేశ్వరరావు, మేడి లింగయ్య, కొండపల్లి గిరి, శ్రీనివాస్ చారి, వెంకన్న, దోటి గణేష్, చంటి, గిరి, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**గుర్రంపోడు: ఏప్రిల్ 2**



:మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి 15 మాసాలుఅయింది.మాది ప్రజా పాలన అంటూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ ఇది ప్రజాపాలన కాదు నయవంచక పాలన, ప్రజా వ్యతిరేక పాలన, మోసపూరిత పాలన, అసమర్థ పాలన, అవివేకుల పాలన గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవు.గత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు ఒకటి అర, 420 గ్యారంటీలను అమలు చేసిన దాఖలాలు లేవు.మహిళలకు ఫ్రీ బస్సు మినహా ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో శాసనమండలిలో మా ఎమ్మెల్సీ సభ్యురాలు కవితక్క మహిళలకు తులం బంగారం ఇస్తామన్నారు,మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తామని హామీ ఇచ్చారు అవి ఎప్పటినుంచి రాష్ట్రంలో అమలు చేస్తారని అడిగితే లేదు, కాదు అమలు చేయలేమని శాసనసభ వేదికగా మంత్రులు సమాధానం చెప్పారు.అంటే ఇది నయవంచక ప్రభుత్వం అని, మోసపూరిత ప్రభుత్వం అని చెప్పక తప్పడం లేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన అనుభవం లేదు, ఏడాదిన్నర అయినా ఆయనకు రాష్ట్రాన్ని పరిపాలించడం రావడం లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, యూనిఫాముల రామారావు, మేడి లింగయ్య, వనమాల మహేందర్, కామర్ల రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, గిరి, , సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కరా?కర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 ఏళ్ల తర్వాత పంచగ్రాహి యోగం.. ఈ రాశులకు ఏడుతరాల సంపద



జ్యోతిష్యం ప్రకారం ఏప్రిల్, మే నెలలు గ్రహాల పరంగా చాలా కీలకమైన నెలలు. శుక్రుడు, బుధుడు, సూర్యుడు, శనిదేవుడు, రాహువు ఏప్రిల్ లోనే మీనరాశిలో కలుస్తున్నారు. ఇటు వంటి అరుదైన పరిణామం దాదాపు శతాబ్ద కా లం తర్వాత జరగబోతోంది. దీనివల్ల ఎంతో శుభప్రదమైన పంచగ్రాహి యోగం ఏర్పడుతోంది. ఈ యోగం కొన్ని రాశులవారిని కుబేరులుగా మారుస్తోంది.

# సామూహిక అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

**నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్**

**బాధితురాలు నుంచి దొంగిలించిన నగదు బంగారం సాదినం**

**జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్**



**నాగర్ కర్నూల్ జిల్లా, ఊరుకొండ:ఏప్రిల్ 2**

ఊరుకొండ,మండల పరిధిలోని ఊరుకొండ పేటలో అత్యాచారం చేసిన నిందితులను ఫస్ట్ ట్రాక్ కోర్టు ప్రొడ్యూస్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ విషయంపై బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం. ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఆంజనేయులు (25). ఎండి సాధిక్ బాబా (28). వాగుల్దాస్ మనీ (21). కార్తీక్ (20). మట్ట మహేష్ గౌడ్ (28). మట్ట ఆంజనేయులు (24). హరీష్ గౌడ్ (23). ఏడుగురు సభ్యుల ముఠా వీరు ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చే భక్తులపై నిఘ ఉంచేవారు. అదే నేపథ్యంలో ఓ వివాహిని (27). శనివారం తమ పిల్లలతో ఆలయానికి చేరుకున్నారు. నిందితుల్లో ఒక్కరు అదే దేవాలయంలో కాంట్రాక్టు విధులు నిర్వహిస్తూ..వీరిని గమనించి తన అనుచర గుణానికి తెలిపాడు. అనంతరం వివాహిత కాల క ృత్యాలు తీర్చు కోవడానికి తన బంధువులతో ఆలయానికి 150 మీటర్ల దూరానికి వెళ్లారు. అప్పటికి వారిని నలుగురు నిందితులు వెంబడించారు. మిగతా ముగ్గురు సెల్ ఫోన్లో ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని వివాహిత బంధువుల పై దాడి చేసి. ఆమెను ఏడుగురు కలిసి సామూహిక అత్యాచారం చేశారు. అనంతరం అత్యాచారానికి గురైన వివాహిత దాహం వేస్తుందని నీళ్లు అడగగా ఆమె ముఖంపై మూత్రం పోసారని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం వారి వద్ద ఉన్న బంగారు వస్తువులు 6000 రూపాయలు తీసుకున్నారు. ఈ విషయం బయటికి చెప్తే మిమ్మల్ని అంతం చేస్తామని వారిని బెదిరించారని ఎస్పీ అన్నారు. వారు బయటపడి దిక్కు తోచని పరిస్థితుల్లో సోమవారం ఉదయం ఊరుకొండ మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు. ఎస్సైలు క ృష? దేవ కురుమూర్తి, సిఐలు నాగార్జున,విషు? వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా మొదటగా ఆలయంలో పనిచేస్తున్న నిందితుడిపై దర్యాప్తు కొనసాగించగా. కొన్ని అంశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. వివాహితపై గ్యాంగ్ రేప్ చేసిన ఏడుగురుపై క్రైమ్ 34/2025. 70( గ్యాంగ్ రేప్). 351 (3 క్రిమినల్ ఇంటి మిండేషన్). 310 (2 డకోటి) సెక్షన్ల క్రింద నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. కేసు చిందించి తగిన ఆధారాలతో నిందితులను పట్టుకున్న కల్వకుర్తి డివిజన్ పోలీసులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి పి వెంకటేశ్వర్లు. సిఐలు నాగార్జున. ఎస్సైలు మాధవరెడ్డి,క ృష? దేవ, కురు మూర్తి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్: ఏప్రిల్ 02**

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, గీతా పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సరూర్‌నగర్ లోని వారి నివాసానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి వెళ్లి పుష్పగుచ్ఛాన్నీ అందజేసి, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లె రవికుమార్ గౌడ్ నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో జీవిం చాలని కోరారు. అనంతరం పల్లె రవికుమార్ గౌడ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, బడేటి సత్యనారాయణ గౌడ్, నరేష్ గౌడ్, బాదేపల్లి పులిరాజు గౌడ్, ఆదిరాల రమేష్, తీగల శ్రీనివాస్, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆకలి తీర్చడామే ప్రభుత్వ లక్ష్యం ఉచిత సన్న బియ్యంపంపిణి కార్యక్రమం ప్రారంభించిన

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్**



**చింతల మానేపల్లి:ఏప్రిల్ 02,**

:-రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివ ృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయడం లక్ష్యం అని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ దండ విఠల్ అన్నారు.చింతలమానేపల్లి మం డలం కేంద్రం లో బుధవారం లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు పూర్తి స్థాయిలో అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారనీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల అభివ ృద్ధి కోసం చేస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునవర్ షరీఫ్ , ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ డుబ్బుల నాన్నయ్య , సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి , డీలర్స్ బింకరి నారాయణ, మస్తాన్, తాజా మాజీ సర్పంచ్ ప్రసాద్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఉప్పులం మహేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందరరేగా ఘన నివాళులు

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు**

**పోగుల సైదులు గౌడ్ మిర్యాలగూడ టౌన్**



**జోగులాంబ గద్వాల ఏప్రిల్ 2,:** భారతదేశ చరిత్రలో ముఖ్యంగా తెలంగాణలో దళిత , బహుజనులు ఏకమై ఉద్యమిస్తే రాజ్యాధికారం సాధించవచ్చని 17వ శతాబ్దంలోనే నిరూపించి చరిత్ర స ృష్టించిన గొప్ప పోరాట యోధుడు ,దక్షిణ భారతదేశం లోని అత్యంత బలిష్ట సామ్రాజ్యమైన గోల్కొ ఒడను జయించి పరిపాలించిన గోల్కొండ తొలి బహుజన చక్రవర్తి అయిన రాజా శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి సందరరేగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సైదులు గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరా?టి శివరామక ృష? , గుణగంటి వెంకన్న గౌడ్, వేముల రామక ృష?, వడ్డబోయిన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలసిన రాజ వంశీయులు



**జోగులాంబ గద్వాల అలంపూర్. ఏప్రిల్ 2**

జిల్లా కేంద్రం లో కొన్ని రోజుల నుండి రగులుతున్న కొత్తబావి (జానకమ్మ బావి) గురించి రాజ వంశీయులు కిష్టారెడ్డి బంగ్లా వంశస్థులు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ను సుహాసిని రెడ్డి, విక్రమాసింహ రెడ్డి, వెంకట క ృషా?రెడ్డి కలసి బావుల చరిత్ర నేపథ్యం గురించి కలెక్టర్ కు వివరించారు. గద్వాల చరిత్రను ఇక్కడ కట్టడాలను ఆధారంగా తీసుకోని సినిమాలు తీసి దేశచరిత్రలో అరుంధతి కోట అంటే గద్వాల గద్వాల అంటే అరుంధతి గా ప్రతి వ్యక్తికి తెలిసిందన్నారు.అలాంటి నేపథ్యం వున్న గద్వాల శిల్పసంపద నేడు కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకొంటూ చరిత్ర ఆనవాలు లేకుండా చేసే వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రజాసంఘాలు, అఖిలపక్షం నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సిపిఎం, సీపీఐ జిల్లా నాయకులు ఆంజనేయులు, నర్సింహా, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు. పాల్గొన్నారు.

# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు..



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మ ృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరు కుతాయి . ఎలాంటి కల్తీలేని పక ృతి వరప్ర సాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే.తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం.కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాంఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలుప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉషో?గ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికమవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా



క్షీణిస్తుంది.ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉషో?గ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉషో?గ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్లు,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది.ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పిఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి..

సాధారణంగా ఆరుబయట చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది.ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్‌కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పాడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇనొక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది.ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు సంచలనం



**న్యూఢిల్లీ :**తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో స్పీకర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, కోర్టులు స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని వాదించారు. దీనికి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే కోర్టులు చూస్తూ ఉండాలా? గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు కోరారు. అయితే ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ స్పీకర్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు కల్పించిందని, ఆయన నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని వాదించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని, డివిజన్ బెంచ్ తీర్పు సరైనదని ఆయన అన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ వాదనలపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. హైకోర్టు జోక్యం చేసుకోవద్దా అని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులుగా న్యాయస్థానాలు వ్యవహరిస్తాయని, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే సుప్రీంకోర్టు కూడా చేతులు కట్టుకుని చూస్తుండాలా అని నిలదీశారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్ గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? అని ఆయన ప్రశ్నించారు. అయితే ఆ ఘటన ప్రత్యేకమైనదని రోహత్గీ బదులిచ్చారు. సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉందని, ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని ఆయన వాదించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, కనీసం ఆలోచించే అవకాశం కూడా ఇవ్వకుండా పిటిషన్లు దాఖలు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని రోహత్గీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్లు 2024 మార్చి 18న ఫిర్యాదు చేయగా, స్పీకర్ 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి తరఫున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. కాగా, గత విచారణలోనూ సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫిరాయింపులను నిరోధించేందుకే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉందని, నిర్ణయం తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఇదేం విడ్డూరం జీతం రూ. 15 వేలు.. ట్యాక్స్ రూ. 34 కోట్లు



**ఆగ్రా :**ఆగ్రాకు చెందిన ఒక సాధారణ పారిశుద్ధ్య కార్మికుడు ఎదుర్కొన్న ఊహించని సంఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నెలకు కేవలం రూ. 15 వేలు సంపాదించే కరణ్ కుమార్ అనే వ్యక్తికి ఆదాయపు పన్ను శాఖ ఏకంగా రూ. 34 కోట్ల పన్ను నోటీసు జారీ చేయడం నిజంగా దిగ్భ్రాంతి కలిగిస్తోంది. తన వార్షిక ఆదాయానికి దాదాపు 22 వేల రెట్లు ఎక్కువ మొత్తంలో పన్ను చెల్లించాలంటూ వచ్చిన నోటీసు చూసి కరణ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్పందించిన అతను.. ఇది తన పొరపాటు కాదని, ఎవరో తన పాన్ కార్డును దుర్వినియోగం చేశారని ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన ఒక్క కరణ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. ఇటీవల అలీగఢ్‌లో ఒక జ్యూస్ వ్యాపారికి కూడా ఇదే తరహాలో రూ. 7.5 కోట్ల పన్ను నోటీసు అందింది. ఈ రెండు ఘటనలను పరిశీలిస్తే, ఒక సాధారణ పోలిక కనిపిస్తోంది. ఇద్దరూ కూడా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు కావడం, వారికి ఊహించని స్థాయిలో భారీ పన్ను నోటీసులు రావడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే, ఎవరో కావాలనే వీరి పాన్ కార్డులను అక్రమంగా ఉపయోగించి పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించి ఉండవచ్చని అనుమానించాల్సి వస్తోంది. పాన్ కార్డు అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక గుర్తింపు పత్రం. దీనిని ఉపయోగించి బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆర్థిక లావాదేవీలు జరపడం వంటి పనులు చేయవచ్చు. అయితే, కొందరు మోసగాళ్లు ఇతరుల పాన్ కార్డులను సంపాదించి, వాటి ద్వారా నకిలీ లావాదేవీలు నిర్వహిస్తూ పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. అమాయక ప్రజల పాన్ కార్డులను ఉపయోగించి పెద్ద మొత్తంలో వ్యాపారాలు చేసి, ఆపై పన్ను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితంగా, అసలు బాధితులు ఊహించని విధంగా పన్ను నోటీసులు అందుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తరహా ఘటనలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఇంత పెద్ద మొత్తంలో నోటీసులు జారీ చేసే ముందు కనీస విచారణ కూడా చేయడం లేదా? ఒక వ్యక్తి యొక్క ఆదాయం, అతని ఆర్థిక లావాదేవీలకు మధ్య ఇంత పెద్ద వ్యత్యాసం ఉన్నప్పటికీ, అధికారులు ఎలా గుర్తించలేకపోతున్నారు? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఆదాయపు పన్ను శాఖ తమ వ్యవస్థలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మరోవైపు, సామాన్య ప్రజలు కూడా తమ వ్యక్తిగత వివరాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా, పాన్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. ఒకవేళ ఎవరైనా అనుమానాస్పదంగా మీ వివరాలు అడిగినా లేదా మీ పాన్ కార్డును దుర్వినియోగం చేస్తున్నట్లు అనిపించినా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. కరణ్ కుమార్ , అలీగఢ్‌లోని జ్యూస్ వ్యాపారి ఎదుర్కొన్న ఈ సమస్యలు కేవలం వ్యక్తిగతమైనవి మాత్రమే కాదు. ఇది వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది.. ఆదాయపు పన్ను శాఖది. తక్షణమే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని గుర్తించి శిక్షించాలి. అంతేకాకుండా, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే కరణ్ కుమార్ లాంటి సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది.. కాకుండా ఉంటుంది.

# హెచ్-1బి లాటరీ.. అస్సలు డిమాండ్ లేదే




**అమెరికా:**అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రావడం.. కఠినమైన వలస విధానాలు.. ఇమ్మిగ్రేషన్ పాలసీలో విదేశీయులను ఎవరినీ అనుమతించకపోవడం వంటి కారణాలతో ఈసారి హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో తగ్గుదల కనిపించింది. ట్రంప్ కఠిన విధానాలతో కొత్తగా అమెరికాకు రావడానికి.. నైపుణ్యాలున్నా కూడా పెట్టుకోవడానికి అటు కంపెనీలు ఆసక్తి చూపించడం లేదు.. ఇటు ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో హెచ్-1బి లాటరీ రిజిస్ట్రేషన్లలో ఊహించని ట్విస్ట్ నెలకొంది.

అమెరికాలోని యజమానులు ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను, ముఖ్యంగా సాంకేతికత, వైద్య సంరక్షణ , విద్య రంగాలలో నియమించుకోవడానికి వీలు కల్పించే హెచ్-1బి వీసా కార్యక్రమం చాలా ముఖ్యమైనది. ఇంతకుముందు వరకూ దీనికి అధిక డిమాండ్ కారణంగా ప్రతి సంవత్సరం యునైటెడ్ స్టేట్స్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ దరఖాస్తుదారులను ఎంపిక చేయడానికి లాటరీని నిర్వహిస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం కోసం హెచ్-1బి రిజిస్ట్రేషన్లు స్వల్పంగా తగ్గి 442,000కు చేరుకున్నాయి, ఇది 2024 ఆర్థిక సంవత్సరంతో సమానంగా ఉంది. అయితే గత కొన్నేళ్లుగా చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో 758,994గా ఉన్న ఈ సంఖ్య 2025లో 470,342కు పడిపోయింది. ఇది 38.6% తగ్గుదల కావడం గమనార్హం..

ఇప్పుడు లబ్ధిదారుల-ఆధారిత వ్యవస్థను ఉపయోగిస్తోంది. ప్రతి దరఖాస్తుదారుడు లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొనేలా చూస్తోంది. తద్వారా ప్రక్రియ మరింత న్యాయంగా జరుగుతోంది. ఈ మార్పు ఎంపిక రేటును 30% నుండి 40%కి పెంచింది.

మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. హెచ్-1బి రిజిస్ట్రేషన్ రుసుములో భారీ పెరుగుదల... పరిపాలనా ఖర్చులను భరించడానికి.. అనవసరమైన దరఖాస్తులను తొలగించడానికs10 నుండి 215కి రుసుమును పెంచారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులను కలిగి ఉన్న యజమానులు ఏప్రిల్ 1, 2025 నుండి ప్రారంభించి 90 రోజుల వ్యవధిలో పిటిషన్‌లను దాఖలు చేయాలి.

హెచ్-1బి పిటిషన్ల తిరస్కరణ రేట్లు సంవత్సరాలుగా మారుతూ వచ్చాయి. 2018లో కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాల కారణంగా తిరస్కరణలు బాగా పెరిగాయి. అయితే 2024 నాటికి ముఖ్యంగా అనుభవజ్ఞులైన న్యాయ బృందాలను కలిగి ఉన్న పెద్ద కంపెనీలకు తిరస్కరణ రేట్లు గణనీయంగా తగ్గాయి. సాంకేతిక , శాస్త్ర రంగాలతో పాటు విద్య , వైద్య సంరక్షణ రంగాలు హెచ్-1బి ఆమోదాలలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. నైపుణ్యం కలిగిన నిపుణులను నియమించడంలో ఈ వీసా యొక్క ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది.

# మీ కష్టాలను కళ్లారా చూశా..

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం నారా లోకేష్



**ప్రకాశం జిల్లా :**ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు గత వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు మంత్రి నారా లోకేష్. ఉన్న పరిశ్రమలను కూడా తమిరికొట్టిన చరిత్ర వారిదని ఆరోపించారు. జగన్ పాలనలో ఒక్క కొత్త కంపెనీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ. 8 లక్ష కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సీబీజీ)కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటేనే ప్రేమ, పౌరుషానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని పేర్కొన్నారు. 2019లో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ జిల్లా నుంచి నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించారని గుర్తు చేశారు. అంతేకాదు, 2024 ఎన్నికల్లో ఏకంగా పది స్థానాల్లో విజయాన్ని అందించిన జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. 'యువగళం' పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానని లోకేష్ పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని ఎంతగా వెనక్కి నెట్టిందో ప్రత్యక్షంగా అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధివైపు దూసుకెళ్తోందన్నారు. ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగానే రాష్ట్రంలో బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని లోకేష్ అన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఒక కీలకమైన ముందడుగు కానుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. బయో ఫ్యూయల్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ సంస్థ ఏకంగా రూ.65 వేల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి పర్యావరణ అనుకూలమైన హరిత విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు.

# మద్యం అమ్మకాల పై అనూహ్య నిర్ణయం

**అమరావతి:**మద్యం అమ్మకాలు.. ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు వరుస నిర్ణయాలు తీసు కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. తెలంగాణలో మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడ లేదు. ఇదే సమయంలో బార్ల విషయం లో రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఆ శాఖ కసరత్తు మొదలు పెట్టింది. తాజా నిర్ణయంతోఏపీలో ఎక్సైజ్ శాఖ తాజాగా రాష్ట్రంలో 44 బార్లకు ఈ-వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లిం చని బార్లను ఈ-వేలం ద్వారా ఔత్సాహికులకు కేటాయించేందుకు మద్యనిషేధ, అబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 బార్లను ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ధ తిలో కేటాయిస్తారు. బార్ల లైసెన్సులు తీసుకునేందుకు ఆసక్తి గల వారు ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7తో ఈ ప్రక్రియ ముగుస్తుంది, అదే విధం గా.. అభ్యర్థులు తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుమును ఏప్రిల్ 8లోగా చెల్లించాల్సి ఉంటుంది. 50వేల జనాభా ఉంటే రూ.5 లక్షలు, 50వేలు- 5 లక్షల జనాభా వరకు రూ.7. 5లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉంటే రూ.10లక్షలుగా దరఖాస్తు రుసుములు నిర్ణయించారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి ఏప్రిల్ 9న బార్ కేటాయిస్తారు. ప్రాంతాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్ సెట్ ధరలు, గెజిట్ నోటిఫికేషన్ వివరాలు ఎక్సైజ్ శాఖ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఇటు తెలంగాణలోనూ డిఫంక్ట్(నాన్ రెన్యూడ్) అయిన 40 బార్లను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రాంతంలో మినహా రాష్ట్రంలోని మిగిలిన చోట్ల 25 బార్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి ఆసక్తిగల వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది.



# మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. జర్నీ గురించి నో టెన్షన్




**హైదరాబాద్ :**హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రాకపోకలు భారీగా ఉంటాయి. 24 గంటలు పాటు మేల్కొని ఉండే ఇలాంటి సిటీల్లో రాత్రిపూట కనీసం 12 గంటల వరకైనా ప్రయాణ సేవలు అందుబాటులో ఉండాలని చాలా మంది కోరుకుంటున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. కొత్త టైమింగ్స్ ఇవే..మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# నేషనల్ వేడుకలు



**నారాయణపేట్ జిల్లా :**దేశవ్యాప్తంగా ఏప్రిల్ 2న "నేషనల్ డే " కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు ప్రమాద బాధితులని హాస్పిటల్ చేర్చేలోపు అంబులెన్స్ గోల్డెన్ అవర్స్ లోనే ప్రమాద బాధితుడికి ప్రథమ చికిత్స చేస్తూ, ఎన్నెన్నో విలువ క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుతున్నందుకు గాను ప్రభుత్వం ఈ వేడుకలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహిస్తుంది ప్రధానంగా ఈఎంటి లు గర్భిణీ స్త్రీలు, పాముకాటు బాధితులు, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో 24 గంటలు అందుబాటులో ఉంది ఉండి వారి యొక్క విలువైన ప్రాణాలు కాపాడడంలో వీరి పాత్ర ఎంతగానో ఉందని అలాగే మీరు చేస్తున్న సేవలను గుర్తింపు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్ మరియు నారాయణపేట జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు నారాయణపేట జిల్లా కేంద్రంలో ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# నీటి సంపులో పడి బాలుడి మృతి



**/ మద్దూరు, (ఏప్రిల్ 2) :** మండల పరిధిలోని దమగాన్ పూర్ గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల వయసు గల మానస్ అనే బాలుడు ఇంటిముందు ఆడుకుంటుండగా ఉదయం 11:30 గంటల సమయంలో ఇంటిముందు ఉన్న నీటిసంపులో పడగ గమనించినవారు బాలుడిని హుటాహుటిన మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని బాలుడి తండ్రి మహిపాల్ తెలిపారు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# సింగరేణి ఏరియా జిఎం ఎం.షాలేం రాజుకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కానారేన్స్ హాలు నందు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజుని బుధవారం కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహారావు కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ సన్మానించడం జరిగింది.

ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగామని అన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివ ృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి క ృషిచేయాలని సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు అధికారులకు యూనియన్ ప్రతినిధులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావుతో పాటు వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి



**మద్దూరు, ( ఏప్రిల్ 2) :** మద్దూరు మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే పాపన్న గౌడ్ అణగారిన వర్గాలు, బహుజనుల కోసం పోరాడారన్నారు. ఆనాటి నిరంకుశ పాలకులను ఎదిరించి సామాన్యుల వైపు నిలిచాడన్నారు. అలాంటి మహానీయుని ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం క ృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంజయ్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సిములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి ముదిరాజ్, సురేందర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందించిన: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

**సమాజాభివ ృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన**

**కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షలి**

**నారాయణపేట్ జిల్లా :** పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి మార్చ్31న పదవీ విరమణ పొందిన డీసీబిఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్ నీ బుధవారం ఉదయం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కానారేన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి వారి సేవలను అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు.పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని,



పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబ సభ్యులతో గడుపుతూ సమాజ సేవ చేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని తెలిపారు. పోలీస్ శాఖ మీకు ఎల్లవేళలా అండగా ఉంటదని ఎస్పీ హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చూసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు.

ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణ మన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ త్వరగా వచ్చేలా చూడాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.

ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఎస్ ఐ లు సునీత, రమేష్, నరేష్, ఆర్ ఎస్ ఐ లు శివ శంకర్, మద్దయ్య, పదవి విరమణ పొందిన రాజా రామ్ భార్య లక్ష్మీ, పిల్లలు పవన్ కుమార్, వెంకటేష్, డిసిఆర్బి స్టాఫ్, డి పి ఓ, ఎస్ బి, ఐటీ కోర్ స్టాఫ్, ఆర్మడు రిజర్వు పోలీసులు, తదితరులు ఉన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**తేదీ, ఏప్రిల్ 02, 2025 నిర్మల్:-**పట్టణంలో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్, యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన అధికారికి ఘనంగా సన్మానం

**– విధి నిర్వహణలో చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయి ఏసీపీ మధు**



**సిద్దిపేట:**రవాణా శాఖ జిల్లా అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కొండల్ రావుకు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం స్థానికి రవాణా శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయనను అధికారులు, సిబ్బంది శాలవాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మధు, రవాణా శాఖ అధికారి పి. శంకర్ నారాయణ లు మాట్లాడారు. విధినిర్వహణలో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయన్నారు.రవాణా శాఖలో కొండల్ రావు తన విధి నిర్వహణలో శాఖ పరంగా ప్రజలకు ఎంతో సేవలు అందించారని కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందినారన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారన్నారు. వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం అధికారులు,సిబ్బంది కొండల్ రావు కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఉపెందర్,రవాణా శాఖ అధికారులు సంతోష్, పురుషోత్తం,క్రిస్టోపర్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి,నజీర్,ఆర్టియే మెంబర్ సూర్య వర్మ, వివిధ పార్టీల నాయకులు రాముగౌడ్, తిరుపతి రెడ్డి, క ృష? తదితరులు ఉన్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా

తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర?క్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..రక్తంలో చక్కెర స్థాయిల పెంపు:ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధు మేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం.ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల తీసుకోవాలి.



## రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు




**తేదీ, ఏప్రిల్ 02, 2025, నిర్మల్:-**పట్టణంలోని బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకునేందుకు సంబంధిత దరఖాస్తు పత్రాలు మండల ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు వారములకు సంబంధిత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శాఖల వారీగా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై సందేహాలను నివ ృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు ఎంచుకున్న స్వయం ఉపాధి ఐచ్చికాలను బట్టి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తుల గడువును పెం చారని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అభిలాష వినోద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, శంకర్, అంబాజీ, మోహన్ సింగ్, ఎసిడిపిఓ నాగలక్ష్మి, ఈడిఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్




పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివేజనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## డిఎంహెచ్ఓ ను కలిసిన గిరిజన నాయకులు



:-తొర్రూరు :మహ బూబాబాద్ జిల్లా నూతన డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన భూక్య రవి రాథోడ్ ను బుధవారం గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తొర్రూర్ మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జైసింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ జిల్లా డిఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు. జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. వైద్యం సక్రమంగా అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, ధరావత్ బాలు, ధారావత్ శశి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ పోస్టర్ను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వణిజ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్ మీద వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర?చంద్రరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ బి.వెంకన్న డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ విద్యా ప్రవీణ డాక్టర్ సుస్మిత రజిని అనురాధ అంజనాదేవి డాక్టర్ సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ ను సూర్తీగా తీసుకోవాలి.స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



నారాయణపేట్ జిల్లా : బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటి మను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అన్నారు.బుధవారం కలె క్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగలాయిలు, శిస్తుల రూపంలో పన్నుల వసూళ్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందరరేగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెలారే అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్ గురునాథ్ గౌడ్ శ్యాంసుందర్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ శేఖర్ గౌడ్, భరత్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ ,శివకుమార్ గౌడ్, క్రాంతి కుమార్ గౌడ్, అశోక్ గౌడ్,వార్డెన్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలి



తొర్రూరు :తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ కి స్థానం కల్పించాలనీ లేకుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన బంజారా విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జేఏసీ నాయకుడు రాజ్ కుమార్ నాయక్ ని బుదవారం తెల్లవారుజామున మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం టిక్య తండాలో నిర్బంధంగా అరెస్టు చేసి తొర్రూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందరరేగా రాజకుమార్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బంజారాలు దాదాపుగా 30 లక్షలు జనాభా కలిగివున్నా మంత్రి పదవి ఇవ్వకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ ఏప్రిల్02:తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు.ఈ బిల్లు ద్వారా బీసీ ఉప కులాలలో ఉన్న అన్ని వర్గాలకు మరింత మెరుగ్గా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించవచ్చని తెలిపారు. బీసీ కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఒక సాహసోపేత నిర?యమని పేర్కొన్నారు. ఈ బిల్లు కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చి బిల్లు ఆమోదానికి క ృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ ఎమ్మెల్యేలు, బీసీ మేధావులు,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కార్యాలయం సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని క్షత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడని సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడని ఆయన అన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అదీ ష్ఠించిన బహుజన చక్రవర్తి నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరధాతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాసపూర్ లో జన్మించాడని తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వస్వమై పాపన్న పెంచి రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు జాగిర్దారులు భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి అతని కులవృత్తిని వదిలిపెట్టి ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గేరిల్లా సైన్యాన్ని తయారుచేసి అగ్రకుల భూస్వాములు వ్యాపారుల గడిలపై దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని తెలిపారు. అలాగే గదిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని కులవృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి ఈత జిలుగు చెట్లను నాటించాడని దక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బహుట ఎగరవేసిన సర్దార్ పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచి పోయే పథకం సన్న బియ్యం పంపిణీ

### వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ నేతలు



షాద్ నగర్ ఏప్రిల్02:మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమ రంగాలలో సువర? పాలన అందిస్తున్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు ఉగాది నాడు హుజూర్ నగర్ వేదికగా సియం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రారంబించారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంబించిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు
సోనియాగాంధీ జాతీయ ఆహార భద్రతా చట్టం తెచ్చినందుకు, ఆమెను "పేదలకు అన్నం పెట్టిన తల్లి అని ప్రశంసించారు. "ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వెలిజర్ల గ్రామంలో రేషన్ షాపులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, రేషన్ డీలర్ అనిమీ కల్పన,వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు కటికెల తిరుపతి యాదవ్, శివ రాజు గౌడ్, మధుసూదన్ రెడ్డి,జాంగారి నర్సింహ, కాంగ్రెస్ యువ నాయకుడు జాంగారి రవి, కందురి ముకుంద గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, దేవగిరి క ృష?,అనిమి గణేష్ గౌడ్, చిన్న శివరాజ్ గౌడ్, కావాలి నర్సింహ కెవి ఎం, జనుముల యధయ్య, దాస్య నాయక్, అన్వర్, తుప్పరి వెంకటయ్య, ఏర్ర పెంటయ్య,వట్టెల మహేష్ యాదవ్, పల్లటి ప్రవీణ్, మట్ట జంగయ్య గౌడ్, శ్రీను నాయక్, రోష య్య ,దిర్షణం సాయి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం సూర్తీదాయకం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ



-తొర్రూరు :రాచరికాన్ని ఎదిరించి స్వేఛ ా కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేఛ ా కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అన్నారు.డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్రాంతి ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారత మాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను సూర్తీగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మధు, జిఎస్పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.మహేష్ కుమార్ గౌడ్,ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్,అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కనక మహాలక్ష్మి గౌడ్,సంఘం నాయకులు చామకూరి ఐలయ్య గౌడ్, చీకటి శ్రీనివాస్, మోడం వెంకన్న, అనపురం వెంకన్న,సోమయ్య గౌడ్,శోభన్ బాబు,నిమ్మల వెంకన్న, జలగం రామ్మూర్తి గౌడ్, కోటగిరి కుమార్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, మోడం సోమ నర్సయ్య, కుంభం జగన్నాథం,కొయ్యడ సాంబశివ, మెరుగు రమేష్,ఊడుగుల రాజ్ కుమార్, పెరుమాండ్ల రవి, మహేష్ గౌడ్, గట్టు కమలాకర్,జలగం రవి, పనస ప్రవీణ్ గౌడ్,ఎల్లా గౌడ్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ కానిడేరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా

### ఎన్ ప్రవీణ సహాయ కార్యదర్శిగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు నియామకం



షాద్ నగర్ ఏప్రిల్02:షాద్ నగర్: కన్స్యూమర్ కాసాెడేరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యద ర్శిగా శ్రీమతి ఎన్ ప్రవీణ, సహాయ కార్యదర్శిగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు లు నియమించబడ్డారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రీతి ప్రమోద్ రాయ్ పాండ్యా నుండి నియామక పత్రం జారీ చేయగా జాతీయ కార్యదర్శి సతీష్ బాబు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియ,తెలంగాణ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి ల ద్వారా నియామక పత్రాలు ప్రవీణ, వెంకన్నబాబులు అందుకున్నారు. ఈ సందరరేగా జాతీయ న్యాయ సలహాదారులు విశ్రాంత జడ్జి మల్యాద్రి మాట్లాడుతూ.. జాతీయ వినియోగదారుల సంఘం చాలా గొప్పదనం ప్రతి వ్యక్తి ఒక కన్స్యూమర్ అని, సమాజంలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా ఉండేలా ప్రతి కన్స్యూమర్ కి అందుబాటులో ఉండి సేవలందించాలని నూతనంగా నియ మితులైన కార్యదర్శి ప్రవీణ,సహాయ కార్యదర్శి డాక్టర్ వెంకన్న బాబులకు సూచనలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మా మిడి భీమిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర నలుమూలలా జిల్లాల వారీగా డివిజన్ల వారీగా మండలాల వారీగా గ్రామస్థాయిలో సైతం కన్స్యూమర్ కానిడేరేషన్ సిసిఐ సంస్థను వ్యాపింప చేస్తామని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి సమాజాన్ని మేలుకొలిపే విధంగా మా కార్యాచరణ ఉండబోతుందని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తులు చంద్రయ్య, నారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాములు, రాష్ట్ర ఎంసీ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏవి రావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుప్రజ, సిసిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా మాపై ఎంతో నమ్మకం ఉంచిరాష్ట్ర కార్యదర్శిగా సహాయ కార్య దర్శిగా నియ మించడానికి క ృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డికి జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియ లకు ప్ర వీణ, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు క ృతజ్ఞతలు తెలియజేశారు..

# హైదరాబాద్‌ను వీడటంపై కీలక ప్రకటన చేసిన సన్‌రైజర్స్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఉచిత పాస్‌ల విషయంలో నెలకొన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతున్న సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్,హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. టికెట్ల విషయంలో వివాదం చోటు చేసుకుంది. లెక్కకు మించి టికెట్లను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుందని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరోపించింది. దీనిపై జట్టు యాజమాన్యం బహిరంగంగానే లేఖ రాయడం జరిగింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే, హైదరాబాద్‌ను వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది. అయితే సన్‌రైజర్స్ చేసిన ఆరోపణలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఖండించింది. వివాదం పెద్దది కావడంతో తెలంగాణ ప్రభుత్వం దీనిలోకి ఎంటర్ అయింది. సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యాన్ని హెచ్‌సీఏ బెదిరిస్తోందని వస్తోన్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. దర్యాప్తు జరిపి నివేదికను సమర్పించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డైరెక్టర్ జనరల్ కె శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్రికెట్ మ్యాచ్‌లకు పాస్‌లు డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఎవరైనా సమస్యలు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నేపథ్యంలో దరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగింది.ఒప్పందం ప్రకారం 10 శాతం టికెట్లు ఇస్తామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తెలిపింది.గతంలో లాగే అన్ని కేటగిరిల్లో పాసులు కేటాయించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కోరింది. దీనికి సైతం సన్‌రైజర్స్ హైదరాబాద్ అంగీకరించింది.దీనిలో భాగంగానే హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ హైదరా బాద్ జట్టు ప్రతినిధులు సమావేశమయ్యారు.ఒప్పందం ప్రకారం 10 శాతం టికెట్లు ఇవ్వడానికి అంగీకరిం చింది .హెచ్‌సీఏకు టికెట్లు యథావిధిగా కొనసాగుతాయని సీఈవో షణ్ముగం తెలిపారు.ఇరువర్గాల మధ్య చర్చల అనంతరం ఈ వివాదానికి తాత్కాలికంగా ముగింపు పలికారు.ఈ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరుపుతోంది.ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ, బీసీసీఐ మధ్య ఉన్న ఒప్పందాల అమలుపై విజిలెన్స్ దర్యాప్తు నివేదిక అనం తరం ప్రభుత్వ నిర్ణయం వెల్లడి కానుంది. ప్రస్తుతం ఈ వివాదం హైదరాబాద్‌లోనే కొనసాగనుంది.

# ఏమిరా బాలరాజు నీ వల్ల ఉపయోగం



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దూకుడు కంటిన్యూ అవుతోంది. వరుసగా రెండో విజయాన్ని అందుకుందా జట్టు. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లల్లో రెండు విజయాలతో మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది.ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది పంజాబ్ కింగ్స్. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. మంగళవారం రాత్రి లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏక్నా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయదుందుభి మోగించింది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. నికొలస్ పూరన్ టాప్ స్కోరర్. 44 పరుగులతో అదరగొట్టాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఆయుష్ బదోనీ 30 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 41, చివర్లో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడాడు.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ ఈ స్కోర్‌ను ఊదిపడేసింది. ఆడుతూ పాడుతూ విజయాన్ని అందుకుంది. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ కోల్పోయినప్పటికీ- పెద్దగా ఒత్తిడికి గురి కాలేదా జట్టు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్- 69, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్- 52 (నాటౌట్), నేహల్ వాధ్వా- 43 (నాటౌట్) పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చారు. 16.2 ఓవర్లల్లో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులతో విజయాన్ని అందుకుంది పంజాబ్ కింగ్స్. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపడింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానా నికి దూసుకెళ్లింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ పొజీషన్‌లో కొనసాగుతోంది.ఈ మ్యాచ్‌లో కూడా విఫలం అయ్యాడు కెప్టెన్ రిషబ్ పంత్. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. అయిదే బంతులను ఎదుర్కొన్నాడీ వికెట్ కీపర్ బ్యాటర్. రెండు పరుగులే చేశాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల బౌలింగ్‌లో యుజ్వేంద్ర చాహల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు ఢిల్లీ కేపిటల్స్‌పై డకౌట్. ఆ తరువాత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగులకే పరిమితం అయ్యాడు.ఇది- లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఓనర్ సంజీవ్ గోయెంకాకు ఆగ్రహానికి గురి చేసినట్టయి ంది. రిషబ్ పంత్‌ను మందలించడం కనిపి ంచింది. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సమయంలో ఈ ఘటన చో టు చేసుకుంది. గోయెంకా.. పంత్ వద్ద నిల్చుని వేలెత్తి మాట్లా డిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. గత సీజన్‌లో అప్పటి కేప్టెన్ కేఎల్ రాహుల్‌తోనూ ఇలాగే బిహేవ్ చేశారాయన.

# ఈ ఓవరాక్షన్‌కు ఎంత పనైంది



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దూకుడు కంటిన్యూ అవుతోంది. వరుసగా రెండో విజయాన్ని అందుకుందా జట్టు. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లల్లో రెండు విజయాలతో మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది.ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది పంజాబ్ కింగ్స్. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. మంగళవారం రాత్రి లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏక్నా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయదుందుభి మోగించింది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. నికొలస్ పూరన్ టాప్ స్కోరర్. 44 పరుగులతో అదరగొట్టాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఆయుష్ బదోనీ 30 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 41, చివర్లో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడాడు.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ ఈ స్కోర్‌ను ఊదిపడేసింది. ఆడుతూ పాడుతూ విజయాన్ని అందుకుంది. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ కోల్పోయినప్పటికీ- పెద్దగా ఒత్తిడికి గురి కాలేదా జట్టు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్- 69, కేప్టెన్ శ్రేయాస్ అయ్యర్- 52 (నాటౌట్), నేహల్ వాధ్వా- 43 (నాటౌట్) పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చారు. 16.2 ఓవర్లల్లో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులతో విజయాన్ని అందుకుంది పంజాబ్ కింగ్స్. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్‌ను భారీగా మెరుగుపడింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ పొజీషన్‌లో కొనసాగుతోంది.పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్‌లో రెండు వికెట్లను కూడా దిగ్వేష్ రాఠీ ఖాతాలో పడ్డాయి. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్‌లను పెవిలియన్ దారి పట్టించాడీ లెగ్ బ్రేక్ బౌలర్. తన నాలుగు ఓవర్ల కోటాలో 30 పరుగులే ఇచ్చి రెండు వికెట్లను అందుకున్నాడు.ఆ ఆనందం అతనికి నిలవకుండా పోయింది. భారీ జరివానాను ఎదుర్కొన్నాడు దిగ్వేష్. ప్రియాన్ష్ ఆర్య అవుట్ అయినప్పుడు అతని వద్దకు వెళ్లి.. చేతిపై ఏదో రాస్తున్నట్లు ప్రవర్తించాడు. గతంలో ఓ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఇదే తరహాలో లక్నో సూపర్ జెయింట్స్‌ను వెక్కించింది.ఇప్పుడు దానికి ప్రతీకారంగా అన్నట్లు వ్యవహరించాడు. ఇది ఫైన్‌కు దారి తీసింది. అతనికి చెల్లించాల్సిన మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. అలాగే- ఓ డీమెరిట్ పాయింట్‌ను ఎదుర్కొనాల్సొచ్చిందతనికి.

# స్వంత మైదానంలో హ్యాట్రిక్ కొడతారా.. గుజరాత్‌ను ఛాలెంజ్ చేస్తారా




ఈ సీజన్‌లో బెంగళూరు వాసులకు మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌ను నేరుగా వీక్షించే అవకాశం రాలేదు. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం వరుస విజయాలతో మంచి జోష్ మీద ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఈ రోజు సొంత గడ్డపై మ్యాచ్ ఆడబోతోంది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో కాస్త ఆలస్యంగా ఐపీఎల్ సంబరాలు మొదలవుతున్నాయి. తాజా సీజన్‌లో ఇప్పటికి పదికి పైగా ఐపీఎల్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. అయితే ఇప్పటివరకు ఈ సీజన్‌లో బెంగళూరు వాసులకు మాత్రం ఐపీఎల్ మ్యాచ్‌ను నేరుగా వీక్షించే అవకాశం రాలేదు. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం వరుస విజయాలతో మంచి జోష్ మీద ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఈ రోజు సొంత గడ్డపై మ్యాచ్ ఆడబోతోంది బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆర్సీబీ తలపడబోతోంది. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైజర్స్ టీమ్‌లను ఓడించి జోరుమీదుంది. ఈ రోజు మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో కూడా గెలుపొంది హ్యా ట్రిక్ సాధించాలని ఉవిళ్లూరుతోంది. ఆయా జట్ల సొంత మైదా నాల్లోనే ఆ జట్లను ఓడించింది. మరి, తాజాగా హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను బెంగళూరు చూడాలి.

## ఆర్ఆర్ డాషింగ్ ఓపెనర్ సంచలనం ఆ జట్టుకు గుడ్‌బై



టీమిండియా డాషింగ్ ఓపెనర్, యువ బ్యాటింగ్ సంచలనం యశస్వి జైస్వాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. తన సొంత జట్టు ముంబైకి గుడ్‌బై చెప్పబోతోన్నాడు. గోవా తరఫున ఆడాలని నిర్ణయించుకున్నాడు.2025- 26 సీజన్ ఆరంభంలోనే గోవాకు తరలి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో గోవాకు అతను కేప్టెన్‌గా అపాయింట్ అయ్యే అవకాశం ఉందని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. గోవా తరఫున ఆడటానికి వీలుగా త్వరలోనే ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయనున్నట్లు పేర్కొంది.ముంబై తరఫున 2019లో తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడాడు యశస్వి జైస్వాల్. ఛత్తీస్‌గఢ్‌తో వాంఖెడే స్టేడియంలో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌తోనే ఆకట్టుకున్నాడు. ముంబై తరఫున ఇప్పటివరకు 36 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లను ఆడిన జైస్వాల్.. 3,712 పరుగులు చేశాడు. ఇందులో 12 చొప్పున సెంచరీలు, హాఫ్ సెంచరీలు ఉన్నాయి.జాతీయ జట్టులో చోటు లభించిన నేపథ్యంలో రంజీ ట్రోఫీల్లో ముంబై తరఫున యశస్వి జైస్వాల్ పెద్దగా ఆడట్లేదీ మధ్య. ఈ ఏడాది జనవరిలో జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన మ్యాచ్ చివరిది. ఇందులో తొలి ఇన్నింగ్‌లో నాలుగు,
రెండో ఇన్నింగ్‌లో 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా ఇప్పటివరకు చెప్పుకోదగ్గ ఇన్నింగ్ ఒక్కటీ నమో దు చేయలేదు. గువాహటిలో చెన్నైసూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు పరుగులకే అవు ట్ అయ్యాడు. అంతకుముందు కోల్‌కత నైట్ రైడర్స్‌ను ఎదుర్కొన్న మ్యాచ్‌లో 24 బంతుల్లో 29 పరుగుల చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ జైస్వాల్ చేసింది ఒక్క పరుగే.

## నాతో పాటు ఆడిన వారు ఇప్పుడు కోచ్‌లుగా ఉన్నారు.. నేనేం చేయాలో నాకు తెలుసు: రోహిత్ శర్మ



రోహిత్ శర్మ ఐపీఎల్‌లో ముంబై టీమ్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించాడు. అయితే గతేడాది అతడిని ముంబై యాజమన్యం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించింది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ తన కెరీర్ గురించి మాట్లాడాడు.రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా, ఐపీఎల్ ముంబై ఇండియన్స్ సారథిగా ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించిన ఆటగాడు. ఐపీఎల్‌లో ముంబై టీమ్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించాడు. అయితే గతేడాది అతడిని ముంబై యాజమన్యం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించింది. హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. తాజా ఐపీఎల్‌ను పరాజయాలతో ప్రారంభించిన ముంబై టీమ్ ఇటీవల కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో గెలుపొందింది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ తన కెరీర్ గురించి మాట్లాడాడు.లినా కెరీర్‌ను గమనిస్తే నేను ఎన్నో పాత్రలు పోషించాను. మొదట్లో మిడిలార్డర్‌లో ఆడా. ఆ తర్వాత ఓపెనింగ్‌కు మారాను. ఐపీఎల్‌లో వేర్వేరు జట్లకు ఆడాను. ముంబైకి కెప్టెన్సీ చేశా. ఇప్పుడు ఆటగాడిగా మారా. నాతో పాటు ఆడిన వారిలో చాలా మంది ఇప్పుడు కోచ్‌లుగా మారిపోయారు. పాత్రలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. కానీ, నా మైండ్‌సెట్ మాత్రం మారలేదు. నా గురించి ముంబై ఇండియన్స్‌కు తెలుసు. మ్యాచ్‌ల్లో గెలుపొందాలి. ట్రోఫీలను గెలవాలి. గత కొన్నేళ్లలో మేం చాలా సార్లు విజేతలుగా నిలిచాం. ఆరంభంలో ఓటములు ఎదురైనా పుంజుకుని విజయాలు సాధించాంలి అని రోహిత్ చెప్పాడు.లిజట్టులోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. ముంబై ఇండియన్స్ కల్చర్ ఏంటో తెలుసు. దూకుడుగా ఆడే ఆటగాళ్లు మా జట్టులో ఉన్నారు. అలాగే చాలా మంది యువకులు కూడా ఉన్నారు. ట్రోఫీలు గెలవడమే మా అందరి లక్ష్యం. ముంబైకి మళ్లీ పునర్వైభవం తీసుకొస్తాంలి అని రోహిత్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

## సచిన్ కుమార్తె సారా టెండూల్కర్ సంచలన నిర్ణయం..



ఐపీఎల్ 2025లో ఇప్పటికే కావ్యాను చూస్తున్న క్రికెట్ అభిమానులకు మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గ్లోబల్ ఇ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2లో ముంబై ఫ్రాంఛైజీని కొనుగోలు చేసి, యజమానిగా మారారు. ఈ విషయాన్ని డిజిటల్ ఎంటర్టై న్మెంట్, టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన జెట్ సింథసిస్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-క్రికెట్ వినోద లీగ్ అయిన 300 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది. దీని ప్రారంభ సీజన్ నుంచి లీగ్ మంచి వృద్ధిని సాధించింది. ఆటగాళ్ల ఆసక్తిలో ఐదు రెట్లు పెరుగుదలతో, సీజన్ 1లో 200,000తో పోలిస్తే 910,000 రిజిస్ట్రేషన్లకు చేరుకుంది.గతంలో కూడా.. నిజానికి, సారా టెండూల్కర్ గ్లోబల్ ఈ-క్రికెట్ ప్రీమియర్ లీగ్ “ముంబై గ్రిజ్లీస్” జట్టును కొనుగోలు చేసింది. ఇది 10 జట్లు పాల్గొనే గేమింగ్ లీగ్. ఈ జట్టు యజమాని అయిన తర్వాత సారా టెండూల్కర్ వెలుగులోకి వచ్చింది. సారా క్రికెట్‌కు పెద్ద అభిమాని కాగా, ఆమె తరచుగా ఐపీఎ ల్‌లో ముంబై ఇండియన్స్‌కు సపోర్ట్ చేస్తు కనిపిస్తుంది. ఆమె తండ్రి సచిన్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్ తరఫున ఆడాడు. ఆమె సోదరుడు అర్జున్ టెండూల్కర్ కూడా ప్రస్తుతం అదే జట్టు లో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో సారాకు ముంబైతో ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పవచ్చు.

## శాంసంగ్ ఏసీల్లో సరికొత్త టెక్నాలజీ..స్మార్ట్ థింగ్స్ కనెక్షన్ సహా అనేక సౌకర్యాలు..



టెక్ ప్రపంచంలో శాంసంగ్ గట్టి పోటీ ఇస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్క రణలు తీసుకొస్తూ వినియో గదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా శాంసంగ్ ఇండియా బెస్పోక్ విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లో ఒక వినూత్నమైన ఫీచర్‌ను ప్రారంభించింది. దీని పేరు “కస్టమైజ్డ్ కూలింగ్”. ఇది కూలింగ్ విధానాన్ని సౌకర్యవ ంతంగా మార్చడానికి, నిద్రను మరింత సులభతరం చేసి, విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు సహాయపడుతుంది. ఈ కొత్త ఫీచర్ (స్మార్ట్ వాచ్ లాంటివి) ద్వారా పనిచేస్తుంది. దీంతోపాటు మాన్యువల్ సర్దుబాట్ల అవసరాన్ని కూడా తగ్గించి, స్థిరమైన ఉష్ణోగ్రతను అందిస్తుంది.ప్రస్తుతం చాలా మంది ఇళ్లలో ఫ్యాన్లను కలిపి ఉపయోగిస్తారు. దీనివల్ల మాన్యువల్ సర్దుబాట్లు చేయడం అవసరం పడుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జాకీ చాన్ మూవీ ట్రైలర్ వచ్చేసింది



ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన ఫ్రాంచైజీలలో 'కరాటే కిడ్' కూడా ఒకటి. దీని లేటెస్ట్ ఫ్రాంచైజ్ 'కరాటే కిడ్: లెజెండ్స్' ఈ సినిమా మే 30న ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఇండియాలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. విశేషం ఏమంటే... అదే రోజున విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' మూవీ సైతం పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతోంది. మరి ఈ నేపథ్యంలో 'కరాటే కిడ్ : లెజెండ్స్'కు తెలుగు రాష్ట్రాలలో తగినన్ని థియేటర్లు దొరకుతాయో లేదో చూడాలి.'కరాటే కిడ్' ఫ్రాంచైజీలో ఇప్పటివరకు లేని విధంగా, ఈ ఆరవ భాగంలో రెండు ఐకానిక్ పాత్రలు జాకీ చాన్ రాల్ఫ్ మాకియో కలిసి తొలిసారి స్క్రీన్‌పై కనిపించనున్నారు. ట్రైలర్‌లో ఆ పాత్ర కోసం వారు కష్టపడిన విధానం, వారి శిక్షణ, మిస్టర్ మియాగీ లెగసీకి ఘన నివాళిని అందించడం... చూడొచ్చు. మే 30న రాబోతున్న ఈ సినిమా కథ లీ ఫాంగ్ అనే కుంగ్ ఫూ కుర్రాడి కేంద్రంగా సాగుతుంది. అతడు తన తల్లితో కలిసి న్యూయార్క్ నగరానికి వచ్చి ఓ ప్రముఖ పాఠశాలలో చేరతాడు. అక్కడ ఒక విద్యార్థిని, ఆమె తండ్రితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఒక లోకల్ కరాటే ఛాంపియన్‌తో గొడవలు మొదలవ్వడం అతని జీవితాన్ని తలకిందులు చేస్తుంది. ఆ తరువాత ఏం జరిగిందనేది ఆసక్తికరంగా ఉండబోతోంది. తనను తానే రక్షించుకోవాలనే తీసుకుంటాడు.

# వినోదాన్ని పంచుతున్న గ్యాంగర్స్ ట్రైలర్



ప్రముఖ దర్శక నిర్మాత, నటుడు సుందర్ సి. ప్రస్తుతం 'గ్యాంగర్స్' మూవీలో హీరోగా నటిస్తున్నాడు. విశేషం ఏమంటే... 'గ్యాంగర్స్' మూవీలో సుందర్ సి పాటు వడివేలు సైతం కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఒకప్పుడు సుందర్ సి దర్శకత్వంలో పలు చిత్రాలలో నటించిన వడివేలు దాదాపు పదిహేను సంవత్సరాల తర్వాత అతనితో చేస్తున్న సినిమా ఇది. వీరిద్దరూ చివరగా 2010 లో 'నగరం మారుపక్కం'లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. దీనికి ముందు సుందర్ సి తొలిసారి లీడ్ రోల్ చేసిన 'తలై నగరం'లో కలిసి నటించారు. ఇక సుందర్ సి. డైరెక్షన్ లో వడివేలు 'విన్నర్, గిరి, లండన్, చిన్నా' తదిదర చిత్రాలు చేశారు. ఇంతకాలానికి వీరు కలిసి నటించిన 'గ్యాంగర్స్' మూవీ ఏప్రిల్ 24న రాబోతోంది. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు.'గ్యాంగర్స్' మూవీలో పీటీ మాస్టర్ గా సుందర్ సి నటిస్తుంటే... అదే పాఠశాలలో అతనికి సీనియర్ గా వడివేలు నటించారు. కేథరిన్ థెస్రా భగవతి పెరుమాళ్, మైమ్ గోపీ, హరీశ్ పేరడి ఇతర కీలక పాత్రలను చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే... తొంభైలనాటి కామెడీ మూవీస్ గుర్తొస్తున్నాయి. ప్రధాన పాత్రధారులు సుందర్ సి, వడివేలు ఇద్దరూ రకరకాల గెటప్స్ లో కనిపించి ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి రెడీ అయ్యారని తెలుస్తోంది. ఈ సినిమాను ఎ.సి.ఎస్. అరుణ్ కుమార్ సమర్పణలో కుష్బూ నిర్మిస్తోంది. గత యేడాది వచ్చిన సి. సుందర్ అరణ్మణై -4 (తెలుగులో 'బాక్') రూ. 100 కోట్ల గ్రాస్ ను సాధించి హిట్ చిత్రంగా నిలిచింది. ఇక అప్పుడెప్పుడో విడుదల కావాల్సి ఆగిపోయిన 'మదగజరాజా' మూవీ సైతం ఈ యేడాది సంక్రాంతికి విడుదలై సక్సెస్ అయ్యింది. దాంతో సుందర్ సి 'గ్యాంగర్స్' మీద భారీ ఆశలే నెలకొన్నాయి. ఇదిలా ఉంటే... సుందర్ సి. ప్రస్తుతం నయనతార నాయికగా 'మూకుతి అమ్మన్ -2' సినిమాను చేస్తున్నాడు.

# సింగీతం చెప్పిన ఆదిత్య 369 ముచ్చట్లు



నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'ఆదిత్య 369' ఆయన కెరీర్ లోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సినిమా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ 34 సంవత్సరాల క్రితం దీనిని నిర్మించారు. ఇప్పుడీ సినిమా ఏప్రిల్ 4న 4కె డిజిటలైజేషన్ తో, 5.1 సౌండ్ మిక్స్ తో జనం ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు అప్పటి మేకింగ్ ముచ్చట్లను గుర్తు చేసుకుని తెలిపారు. ఆయన వయస్సు ఇప్పుడు 93 సంవత్సరాలు.అప్పటి మేకింగ్ ఎక్స్ పీరియన్స్ గురించి చెబుతూ, "చాలామంది 'బ్యాక్ టు ద ఫ్యూచర్ ' ఇన్స్పిరేషన్ తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్ ' చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అందులో ఉంటాయి. నేను డైరెక్టర్ అయిన తర్వాత ఇది ఒక సబ్జెక్టుగా తీస్తే బాగుంటుందన్న ఆలోచనతో దానికి సంబంధించిన లైన్ ఆర్డర్ మొత్తం రఫ్ గా పెట్టుకున్నాను. ఆ తర్వాత ఇది ఎలా చేద్దాం? ఎవరితో చేద్దాం? అని ఆలోచిస్తున్నప్పుడు.. బెంగళూరు ఫ్లయిట్ లో ఎస్పీ బాలసుబ్రమణ్యంతో నేను ట్రావెల్ చేయడం జరిగింది. ఆ సమయంలో ఇద్దరం అదీ ఇదీ మాట్లాడుకుంటుండగా.. నా దగ్గర ఒక సబ్జెక్టు ఉందని నేను చెప్పడం మొదలుపెట్టాను. ఆయన ఫుల్ ఎక్సైట్ అయ్యారు. 'కాన్సెప్ట్ చాలా బాగుంది.. మనం ఇది తప్పకుండా చేయాలి' అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి తెలుసో తెలియదో.. ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు ఇద్దరు ముగ్గురు పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లకు స్టోరీ గురించి చెప్పారు. కానీ వారికి సైన్స్ ఫిక్షన్ అనే కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఒక ఫాంటసీ సినిమా అనుకున్నారు. కానీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మాత్రం కథను బాగా నమ్మారు. కృష్ణ ప్రసాద్ గారికి చెప్పారు. ఆయనకు కూడా సైన్స్ ఫిక్షన్ అనేటువంటి జోనర్ గురించి తెలియదు. కానీ ఆయన గొప్పతనం ఏంటంటే.. పెద్ద పెద్ద నిర్మాతలే ఇదేమిటని సందేహిస్తున్న సమయంలో ఇందులో ఏదో ఉంది అనేటువంటి ఫీలింగ్ ఆయనకు వచ్చింది. ఇది మామూలు ఫాంటసీ కాదు.. మామూలు చరిత్ర కాదు.. ఇది ఇంకేదో ఉంది.. అని చెప్పి ఒక గుడ్డి నమ్మకంతో కృష్ణ ప్రసాద్ దూకేశారు. స్విమ్మింగ్ గురించి తెలుసుకుని నీళ్లలోకి దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్ గారిదే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు" అని అన్నారు.

మూవీ కాస్టింగ్ గురించి వివరిస్తూ, "బాలకృష్ణ గారిని ముందు అనుకున్నాం. ఆ తర్వాత కృష్ణ ప్రసాద్ గారే ఆర్టిస్ట్‌ల సెలక్షన్ బాధ్యతను తీసుకున్నారు. హీరోయిన్ గా విజయశాంతి ఉంటే బాగుంటుందని కృష్ణ ప్రసాద్ గారు, బాలకృష్ణ గారు భావించారు. ఆమె కూడా చాలా ఎక్సైట్ అయింది. కానీ ఆమె కాల్షీట్లు సెట్ అవ్వలేదు. ఈ పర్టిక్యులర్ సబ్జెక్టుకు ఆర్టిస్ట్‌ల టైం అనేది మోర్ ఇంపార్టెంట్. కావాల్సినప్పుడు ఆర్టిస్టులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. మోహిని అనే అమ్మాయి ఎలా వచ్చిందంటే.. మైఖేల్ మదన కామ రాజన్ సినిమాకు వర్క్ చేస్తున్న సమయంలో ఒక రోజు దర్శక రచయిత పంజు అరుణాచలం గారితో మాట్లాడుతున్నాను. ఆయనకు హార్స్ రేసులపై మక్కువ ఎక్కువ. ఎప్పుడూ హార్స్ రేసులకు సంబంధించి పుస్తకాలు పట్టుకుని ఉండేవారు. మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగా.. ఆయన చెప్పారు. తమ హార్స్ క్లబ్ లో సెక్రటరీ కూతురు ఉంది.. చూడచక్కగా ఉంటుందంటూ మోహినిని పరిచయం చేశారు. అప్పటికే తమిళంలో ఆమె రెండు సినిమాలు చేసి ఉంది. దాంతో ఆమెను ఆడిషన్ చేశాము. యాక్టింగ్, డ్యాన్స్ చక్కగా చేస్తుంది.. పైగా అడిగినన్ని కాల్షీట్స్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. కెమెరామన్ పీసీ శ్రీరామ్ కూడా మోహినిని రికమండ్ చేశారు.

## వాళ్ల విడాకులతో నాకు సంబంధం లేదు.. ఇదే ఫైనల్ వార్నింగ్



చిత్ర పరిశ్రమలో గత కొన్నేళ్లుగా విడాకుల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ప్రేమ, పెళ్లి, విడాకులు అనేవి చాలా కామన్ అయిపోయాయి . ప్రేమ పెళ్లి చేసుకున్నప్పటికీ మనస్పర్థల కారణంగా కొన్ని జంటలు విడిపోవడం వారి అభిమానులకు సైతం ఊహించని షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే నాగ చైతన్య-సమంత, ధనుష్-ఐశ్వర్య రజనీకాంత్, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ దంపతులు ఇలా జంటలు విడాకులు తీసుకున్నారు.ఇక వారి బాటలోనే ప్రముఖ సంగీత దర్శకుడు, హీరో జీవీ ప్రకాశ్ కూడా గతేడాది తన భార్య తన భార్య సైంధవికి విడాకులు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే రీసెంట్ గానే ఈ వ్యవహారంలో వారిద్దరూ కలిసి ఒకే కారులో కోర్టుకు రావడం చర్చనీయాంశం అయ్యింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట తమ 12 ఏళ్ల వివాహ బంధాన్ని విడాకులతో ముగించారు. అయితే జీవీ ప్రకాష్, సైంధవి విడాకులు తీసుకోవడానికి ఓ హీరోయిన్ కారణం అంటూ సోషల్ మీడియాలో ఆమెను తెగ ట్రోల్ చేస్తున్నారు.ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్లకు మధ్య ఎఫైర్ నడుస్తుందని వార్తలు రావడం సహజమే. రెండు, మూడు సినిమాల్లో కలిసి నటిస్తే ఉంటాయి.

# ఏడాది తర్వాత ఓటీటీలో రజనీ మూవీ



సినిమా థియేటర్లలో ఆడకపోతే... ఎంత పెద్ద స్టార్ హీరో నటించినా... ఓటీటీలో దానికి డిమాండ్ ఉండదు. ఇక ఆ సినిమా కాంట్రవర్సీని క్రియేట్ చేస్తే... ఓటీటీ సంస్థలు స్ట్రీమింగ్ చేయడానికి వెనకడుగు వేస్తాయి. సౌతిండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ మూవీ విషయంలో అదే జరిగింది. రజనీకాంత్ ప్రధాన పాత్రధారిగా 'లాల్ సలామ్'అనే మూవీని ఆయన కూతురు ఐశ్వర్య డైరెక్ట్ చేసింది. లైకా ప్రొడక్షన్ హౌస్ దీనిని నిర్మించింది. అయితే ఇందులో ప్రధాన పాత్రలు పోషించింది విష్ణు విశాల్, విక్రాంత్. రజినీకాంత్ ముస్లీం నాయకుడిగా కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందు రకరకాల వివాదాలకు నెలవుగా మారింది. సినిమా కంటెంట్ మిస్ అయ్యిందని దర్శక నిర్మాతలు వాపోయారు. తమ దగ్గర ఉన్నవాటిని బేస్ చేసుకునే సినిమాను రిలీజ్ చేశారు. అయితే గత యేడాది సంక్రాంతికి రావాల్సిన ఈ సినిమా వాయిదా పడి, ఫిబ్రవరిలో విడుదలైంది. రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆశగా థియేటర్లకు వెళ్ళి ఆయన పాత్ర తీరును, సినిమా చూసి నీరసించిపోయారు. మూవీ ఏ మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఘోర పరాజయం పాలైంది. ఈ సినిమా ఓటీటీ హక్కుల కోసం అప్పట్లో నెట్ ఫ్లిక్స్ సంస్థ భారీ మొత్తం ఇచ్చి అగ్రిమెంట్ చేసుకుంది. సినిమా విడుదలలో జాప్యం, కంటెంట్ ఆశించిన స్థాయిలో లేకపోవడం, రజనీకాంత్ ది కేవలం కీలక పాత్ర మాత్రమే కావడంతో... ఈ సంస్థ తన అగ్రిమెంట్ ను రద్దు చేసుకుంది. దాంతో 'లాల్ సలామ్' ఓటీటీలో స్ట్రీమింగ్ కాకుండా ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఇంతకాలానికి... యేడాది తర్వాత అది సన్ నెక్స్ట్ లో ఏప్రిల్ 4న స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన వారూ, చూద్దామనుకుంటూ ఉండగానే థియేటర్లలో తీసేసిన కారణంగా ఆ కోరిక తీరని వారు.. ఇప్పుడు ఓటీటీలో చూసే ఛాన్స్ దక్కింది.

## నాలుగు భాషల్లో ఆరాధ్యదేవి శారీ



రామ్ గోపాల్ వర్మ నిర్మాణ భాగస్వామ్యం, పర్యవేక్షణలో రూపుదిద్దుకుంది 'శారీ' చిత్రం. ఏప్రిల్ 4న నాలుగు భారతీయ భాషల్లో ఈ సినిమా జనం ముందుకు వస్తోంది. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా 'ఎ' సర్టిఫికెట్ జారీ చేశారు. తాజాగా చిత్ర బృందం సమక్షంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఆరాధ్యదేవి సత్య యాదు ప్రధాన పాత్రలు పోషించిన 'శారీ' సినిమాకు గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. వర్మ మూల కథను అందించారు. ఈ సినిమాను రవిశంకర్ వర్మ డైరెక్ట్ చేశారు. 'గులాబీ' చిత్రానికి సంగీతం అందించిన శశిప్రీతమ్ మరోసారి 'శారీ' చిత్రానికి వర్క్ చేశారు. వర్మ సినిమాలకు వర్క్ చేయడం తనకు ఎప్పుడూ ఆనందాన్ని కలిగిస్తుందని, తన పాటలన్నింటినీ వర్మ కే అంకితం ఇస్తున్నానని ఆయన చెప్పారు.'శారీ' సినిమా దర్శకుడు గిరి కృష్ణ కమల్ ఎంతో కాలంగా తనతో ట్రావెల్ అవుతున్నాడని, తాను చెప్పిన మూలకథను అతను డెవలప్ చేసిన విధానం నచ్చి దర్శకత్వ బాధ్యతలు అప్పగించానని రామ్ గోపాల్ వర్మ అన్నాడు. ఈ సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, ఈ మూవీతో పరిచయం కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆరాధ్యదేవి తెలిపింది. ఈ మూవీలో నటించడం తనకో వర్క్ షాప్ వంటిదని ఆమె అన్నారు. తన సహ నటుడు సత్య యాదుకు ఆరాధ్యదేవి కృతజ్ఞతలు చెప్పింది. ఈ సినిమాలో ఆరాధ్య దేవి అందంగా కనిపించడంతో పాటు పలు సన్నివేశాలలో డీ-గ్లామర్ గానూ నటించిందని, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దారుణాలను ఈ సినిమాలో చూపించే ప్రయత్నం చేశామని దర్శకుడు గిరి కృష్ణ కమల్ చెప్పారు. ఈ ఇంటెన్స్ డ్రామాలో ప్రతి పాత్ర బలమైనదేనని, ఉందని సత్య యాదు అన్నారు.

## జపాన్‌లో దుమ్ము రేపుతున్న 'దేవర'



జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన దేవర చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని దక్కించుకుంది. చిత్రానికి మిశ్రమ స్పందన లభించినప్పటికీ రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టగలిగింది. కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి కల్యాణ్ రామ్, మిక్కిలినేని సుధాకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. జాన్వీకపూర్ కథానాయికగా నటించింది. బాలీవుడ్ లో రూ.65 కోట్ల గ్రాస్ కలెక్షన్లు వచ్చాయి. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా కొన్ని నెలలపాటు టాప్ ట్రెండింగ్ లో నిలిచింది. పలు దేశాల్లోని ప్రేక్షకులంతా చూడటంతో ఈ రేటింగ్ సాధ్యమైంది.ఆర్ఆర్ఆర్ ఏడాదిపాటు థియేటర్లలో ఆడిందిజపాన్ లో విపరీతమైన అభిమానులున్న జూనియర్ ఎన్టీఆర్ తన దేవరను కూడా అక్కడ విడుదల చేశారు.

# సెక్సీ హీరోయిన్ మనోవేదన...




ముప్పై రెండేళ్ళ పాయల్ రాజ్ పుత్ మనసు గాయపడింది. దాదాపు ఏడేళ్ళ క్రితం 'ఆర్.ఎక్స్. 100' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఆ సినిమా ఘన విజయం సాధించడంతో ఓవర్ నైట్ స్టార్ డమ్ ను సంపాదించుకుంది. అయితే... రాత్రికి రాత్రి గుర్తింపు అనే మాటను పాయల్ అంగీకరించేది కాదు... కొన్నేళ్ళ కృషి, పట్టుదల, పరిశ్రమ కారణంగా తనకు ఈ విజయం లభించిందని, ఇది ఓవర్ నైట్ లభించిన అదృష్టం కాదని చెబుతుండేది. అయితే... 'ఆర్.ఎక్స్. 100' మూవీ తర్వాత పాయల్ ను వెతుక్కుంటూ చాలానే అవకాశాలు వచ్చాయి. వాటిలో కొన్నింటి మాత్రమే ఆమె ఎంపిక చేసుకుంది. కానీ ఆ సినిమాలు సైతం పాయల్ ను నిరాశకు గురిచేశాయి. పైగా 'ఆర్.ఎక్స్. 100' వచ్చి సెక్సీ హీరోయిన్ ముద్ర నుండి ఆమె బయట పడలేకపోయింది. 'వెంకీమామ డిస్కో రాజా వంటి సినిమాలు చేసినా... పాయల్ కు అవేవీ పెద్దంత ఉపయోపడలేదు. సినిమాలతో పాటు 'అనగనగా ఓ అతిథి' వంటి ఓటీటీ మూవీస్ కూడా చేసింది. ఆన్‌లైన్ సినిమా టిక్కెట్లుఅవకాశం ఏ భాషలో లభించినా... దానిని పాయల్ రాజ్ పుత్ ఒడిసి పట్టుకుంది. అలా పంజాబీ, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలో నటించింది. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చినా... ఆమెకు గ్రాండ్ విక్టరీని అందించిన చిత్రాలు మాత్రం లేవనే చెప్పాలి. ఇదే సమయంలో తనను తెలుగులో పరిచయం చేసిన అజయ్ భూపతి దర్శకత్వంలో మరోసారి 'మంగళవారం' మూవీలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ఆమెకు పరాజయాన్నే అందించింది. దాంతో విసిగి వేసారిన పాయల్ రాజ్ పుత్ ఓ కాంట్రవర్షియల్ స్టేట్ మెంట్ ఇచ్చేసింది. సినిమాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవ దానికి కేవలం ప్రతిభ ఒక్కటే సరిపోదని తేల్చి చెప్పేసింది. నెపోటిజమ్, ఫేవరెటిజమ్ ఉన్న ఈ రంగంలో రాణించడం అంత సులభం కాదని వాపోయింది. వచ్చిన అవకాశాలు చివరి నిమిషంలో చేజారిపోవడం, అర్థమౌతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861